aruhi
aruhi group
BBTV
BBTV TELUGU
BBTV NETWORK

www.mahaaprabha.com

నమస్తే
మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

మంగళవారం
13-10-2026 సంపుటి : 01 సంచిక : 202 పేజీలు : 08 వెల : ₹ 5/-

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA. తెలంగాణ NAMASTEY MAHAAPRABHA TGTEL/26/A0738 mahaaprabha.com Email : info@mahaaprabha.com



దద్దరిల్లిన ఢిల్లీ

రాహుల్ గాంధీ నేతృత్వంలో సుప్రీంకోర్టు దిశగా భారీ ర్యాలీ

ప్రజాస్వామ్యం కోసం ఇండియా కూటమి మహా ప్రదర్శన

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- ఓటర్ల జాబితా సవరణల్లో అక్రమాలపై న్యాయపరమైన చర్యలు కోరిన విపక్షాలు
- బారికేడ్లతో ర్యాలీని అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు
- కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమి పార్టీల నేతల భాగస్వామ్యం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలిసేందుకు విపక్ష నేతల యత్నం
- పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- వీధి నిరసనతో పాటు న్యాయపోరాటానికి కాంగ్రెస్ సిద్ధం

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు కాపాడాలనే డిమాండ్లతో దేశ రాజధాని ఢిల్లీ అట్టుడికింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నేతలు భారీ ప్రదర్శన నిర్వహించారు. 'చలో ఢిల్లీ--మార్చ్ ఫర్ డెమోక్రసీ' నినాదంతో సుప్రీంకోర్టు దిశగా సాగిన ఈ ర్యాలీని పోలీసులు బారికేడ్లతో అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్ సహా పలువురు విపక్ష నేతలు ఆందోళనలో పాల్గొన్నారు. మరోవైపు, ఎన్నికల వ్యవహారంపై తమ అభ్యంతరాలను వివరించేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను కలిసేందుకు విపక్ష నేతలు ప్రయత్నించగా, న్యాయపరమైన పరిష్కారం కోరేవారు పిటిషన్ దాఖలు చేసుకోవాలని ఆయన సూచించినట్లు సమాచారం. దీంతో వీధి నిరసనలతో పాటు న్యాయపోరాటం ద్వారానూ ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెంచేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

03





ఇది మరో స్వాతంత్ర్య పోరాటం

ఓట్ల తొలగింపునకు మోడీ, షా, జ్ఞానేశ్ కుట్ర



- గతంలో అర్హులకు ఓటు హక్కు కల్పించేందుకే ఎస్ఐఆర్
- జనాభా పెరుగుతుంటే ఓట్ల సంఖ్య ఎలా తగ్గుతుంది?
- రాహుల్ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం
- ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత
- ఎన్నికల సంఘం పనితీరులో పారదర్శకతకు డిమాండ్
- అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించొద్దని స్పష్టీకరణ
- తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఢిల్లీలో సీఎం దిశానిర్దేశం

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. జనాభా పెరుగుతున్నప్పుడు ఓటర్ల సంఖ్య ఎందుకు తగ్గుతోందని ప్రశ్నించిన ఆయన, ఓటు హక్కు పరిరక్షణ కోసం రాహుల్‌గాంధీ నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 12 (మహాప్రభ)

దేశ ప్రజల ఓటు హక్కును కాపాడుకునేందుకు తాము చేస్తున్న పోరాటం మరో స్వాతంత్ర్య ఉద్యమమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకత్వంలో ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వేచ్ఛ, స్వపరిపాలన తెచ్చిపెందుకు అనాడు కాంగ్రెస్ నాయకులు పోరాడారని, ఇప్పుడు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకునేందుకు పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

-మిగతా 3 లో



03

ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు
- తమిళనాడు గవర్నర్‌గా రాజేంద్ర అర్లేకర్
- కేరళకు ఓం ప్రకాశ్ మాథుర్ బదిలీ
- ఒడిశా గవర్నర్‌గా బ్రిజ్ మోహన్ నియామకం
- కర్ణాటకకు సుధా యాదవ్ ఎంపిక
- ఉత్తరాఖండ్ గవర్నర్‌గా ధాల్ సింగ్ బిసేన్
- సిక్కిం గవర్నర్‌గా దుష్యంత్ గౌతమ్
- ఆరు రాష్ట్రాల్లో గవర్నర్ల బాధ్యతల్లో మార్పులు



03

ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణుల పరీక్షలు

- తూర్పు సముద్ర జలాల దిశగా క్షిపణుల ప్రయోగం
- ప్యోంగ్యాంగ్ నుంచి పరీక్షించినట్లు దక్షిణ కొరియా వెల్లడి
- ఓ క్షిపణి 900 కిలోమీటర్లకు పైగా ప్రయాణించినట్లు సమాచారం
- 17 నిమిషాల వ్యవధిలో రెండు క్షిపణులను గుర్తించిన జపాన్
- తొలి క్షిపణి 220 కిలోమీటర్లు ప్రయాణించినట్లు అంచనా
- రెండో క్షిపణి దూరం 910 కిలోమీటర్లుగా గుర్తింపు
- హైపర్‌సోనిక్ ఆయుధ పరీక్ష జరిగి ఉండొచ్చని జపాన్ అనుమానం
- కొరియా దేశాల మధ్య ఉద్రిక్తతల వేళ తాజా ప్రయోగాలు



మహిళలకు 50 శాతం సీట్లు

- రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మహిళలకు ప్రాధాన్యం
- ప్రకటించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
- మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తామని వెల్లడి
- బంజారాహిల్స్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు
- మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ ఆడిన కవిత
- మహిళలు, బహుజనుల అభ్యున్నతికి కృషి చేస్తామని హామీ
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక
- భావితరాలకు బతుకమ్మ పాటలను అందించాలని పిలుపు

హైదరాబాద్, అక్టోబర్ 12 (మహాప్రభ)

మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామని, తమ పార్టీ తరఫున రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మహిళలకు 50 శాతం సీట్లు కేటాయిస్తామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. రాజకీయాల్లో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు మహిళలు, బహుజనుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా నాయకులతో కలిసి బతుకమ్మను పేర్చి, పాటలు పాడుతూ సంబురాలు చేసుకున్నారు. అనంతరం గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.

-మిగతా 3 లో

సౌదీపై ఎడతెగని దాడులు

- క్షిపణుల వర్షం కురిపిస్తున్న హౌతీలు
- దమ్మామ్ విమానాశ్రయంపై ఎటాక్
- తాజా దాడుల్లో ఒకరు మృతి.. 11 మందికి గాయాలు
- క్షతగాత్రుల్లో ముగ్గురు భారతీయులు.. ఐసీయూలో చికిత్స

రియాద్: అక్టోబర్ 12 (మహాప్రభ)

సౌదీ అరేబియాపై హౌతీ రెబెల్స్ దాడులు ఆగడం లేదు. సౌదీలోని ప్రధాన విమానాశ్రయాలపై వరుస దాడులు చేస్తున్న హౌతీలు, తాజాగా దమ్మామ్‌లోని కింగ్ ఫహద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుపై క్షిపణులతో విరుచుకుపడ్డారు. అటు రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై మరోసారి దాడిచేశారు. తాజా దాడిలో ఒక పాకిస్తాన్ జాతీయుడు మరణించగా,

-మిగతా 3 లో

రైతుల కన్నా బీరు ఫ్యాక్టరీలే ముఖ్యమా?



రైతుల కష్టాలపై ప్రభుత్వానికి పట్టింపు లేదన్న హరీశ్‌రావు

- ఎల్‌నినో హెచ్చరికలున్నా ముందస్తు చర్యలు తీసుకోలేదని విమర్శ
- విద్యుత్ కోతలతో ఎండిపోతున్న పంటలు
- బొగ్గు నిల్వలు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో నిర్లక్ష్యం
- సాగు, తాగునీటి ఇబ్బందుల మధ్య మద్యం కంపెనీలకు నీళ్లా?
- సింగూరు మరమ్మతుల పేరుతో 29 టీఎంసీలు ఖాళీ చేశారని ఆరోపణ
- రేవంత్ నీళ్లు వదులుతుంటే.. చంద్రబాబు ఒడిసిపడుతున్నారని వ్యాఖ్య
- తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత ధ్వజం

హైదరాబాద్ అక్టోబర్ 12 (మహాప్రభ)

రాష్ట్రంలో విద్యుత్ కోతలు, సాగునీటి సమస్యలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యమే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతుల కంటే ప్రభుత్వానికి ముఖ్యమైన అంశాలు ఏమున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో తగ్గిన వలసలు కాంగ్రెస్ పాలనలో మళ్లీ

-మిగతా 3 లో



03

ఇక దేశమంతా జంతర్ మంతర్ అవుతుంది!

- జంతర్ మంతర్ గుర్తింపు రద్దుపై అభిజీత్ దీపక్ ఆగ్రహం
- నిరసనలంటేనే కేంద్రానికి సమస్య అంటూ విమర్శలు
- ప్రజాస్వామ్యాన్ని కూడా రద్దు చేస్తారా అని మోదీపై ప్రశ్న
- నిరసనలకు మూడు కొత్త వేదికలను గుర్తించిన ఢిల్లీ పోలీసులు
- ఎస్ఐఆర్ వివాదంపై జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ప్రతిపక్షాల డిమాండ్
- జంతర్ మంతర్ వద్ద కట్టుదిట్టమైన భద్రత.. నిరసనకారుల అరెస్టులు

శాంతిభద్రతలు నా పరిధిలోనివి కాదు

భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్



న్యూఢిల్లీ: అక్టోబర్ 12 (మహాప్రభ)

ఢిల్లీలో జరుగుతున్న నిరసనలు, అంక్షల పరిస్థితిపై భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) సూర్యకాంత్ స్పందిస్తూ, ఇది పూర్తిగా శాంతిభద్రతలకు సంబంధించిన అంశమని, న్యాయవ్యవస్థ పరిధిలోకి రాదని స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌పై పలు ఆరోపణలతో మెమోరాండం సమర్పించేందుకు కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ కోరిన వ్యక్తిగత భేటీని ఆయన తిరస్కరించారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న అంశాలపై బయట సమావేశాలు నిర్వహించడం రాజ్యాంగ సిద్ధాంతానికి, న్యాయ నైతికతకు విరుద్ధమని ఆయన తేల్చి చెప్పారు.అలా అయితే రాజీనామా చేయండి సీజేఐపై కాంగ్రెస్ వివాదాస్పద పోస్ట్ శాంతిభద్రతలు తన పరిధిలోని అంశం కాదని సీజేఐ చేసిన వ్యాఖ్యలపై కేరళ కాంగ్రెస్ విభాగం సోషల్ మీడియా వేదికగా తీవ్ర స్థాయిలో స్పందిస్తూ, శాంతిభద్రతలు మీ పరిధి కానప్పుడు వెంటనే పదవికి రాజీనామా చేయాలని, ఆ బాధ్యతలు సమర్థంగా నిర్వహించగల మరొకరిని తాము ఎంపిక చేసుకుంటామంటూ 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. అయితే దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన ఈ వ్యాఖ్యలు విమర్శలకు దారి తీయడంతో కాంగ్రెస్ పార్టీ కొద్ది గంటల్లోనే ఆ పోస్టును తొలగించింది.

ప్రాణం తీసిన మెట్రో సీటు గొడవ

ఢిల్లీలో మాజీ ఐపఎస్ అధికారి అరెస్ట్



న్యూఢిల్లీ అక్టోబర్ 12 (మహాప్రభ)

మెట్రో సీటు విషయంలో జరిగిన గొడవ చివరకు వ్యక్తి ప్రాణాలు తీసింది. ఈ నెల 8న జరిగిన ఈ ఘటన ఇప్పుడు సంచలనంగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పవన శర్మ (48), ఆయన తల్లి దుర్గాదేవి (65) యమునా విహార్‌వైపు ఢిల్లీ మెట్రోలో వెళ్తున్నారు. మండి స్టేషన్ వద్ద రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సంజయ్ ప్రతాప్ సింగ్ (65), ఆయన కొడుకు సిద్ధార్థ్ సింగ్ ఎక్కారు. వారు శర్మ, ఆయన తల్లి వద్దకు వచ్చి సీనియర్ సిటిజన్ సీటు విషయంలో గొడవపడ్డారు. సంజయ్ ప్రతాప్ సింగ్ పవన శర్మను చెంప మీద కొట్టాడు. దీంతో పవన శర్మ ప్రతిఘటించడంతో సిద్ధార్థ్ సింగ్ కూడా దాడి చేశాడు. ఈ దాడిలో పవన్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. పోలీసులు పవన శర్మను దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు తెలిపారు. దుర్గాదేవి ఫిర్యాదుతో నిందితులు సంజయ్ ప్రతాప్ సింగ్, సిద్ధార్థ్ సింగ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు.

నిరసన తెలపడం ఇక ఉచితం కాదు!

రామ్‌లీలా మైదాన్‌కు లక్షల్లో ఫీజు



న్యూఢిల్లీ, అక్టోబర్ 12 (మహాప్రభ)

ఇక ఢిల్లీలో నిరసన తెలపడం డబ్బుతో కూడుకున్న వ్యవహారం కానున్నది. జంతర్ మంతర్‌కు ప్రత్యామ్నాయంగా నిరసనల కోసం కేటాయించిన మూడు కొత్త ప్రదేశాలలో ఒకటైన రామ్‌లీలా మైదాన్ రానున్న రెండున్నర నెలల పాటు బుకింగ్‌కు అందుబాటులో లేదు. దీని బుకింగ్ రుసుము రోజుకు రూ.50,000. దీనికి అదనంగా రూ.55,000 సెక్యూరిటీ డిపాజిట్(తిరిగి వాపసు వస్తుంది) ఉంటుంది. పన్నులతో కలిపి ఒక రోజు బుకింగ్‌కు అయ్యే ప్రారంభ ఖర్చు రూ.1.21 లక్షలు అవుతుంది అని ఒక అధికారి తెలిపారు. మైదానంలో కేవలం 150 మందికి మాత్రమే చోటు ఉంటుందని మున్సిపల్ అధికారులు స్పష్టం చేశారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యానవన శాఖ ద్వారా ఈ మైదానాన్ని బుక్ చేసుకోవాలి. ఒక దరఖాస్తును ఆమోదించే ముందు ఢిల్లీ పోలీసుల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్ఓసీ) తప్పనిసరి అని అధికారులు చెప్పారు. జంతర్ మంతర్‌లో నిరసనలకు ఎటువంటి చెల్లింపు అవసరం లేదు.

బాణసంచాకు, మతానికి సంబంధం ఏమిటి?

-ప్రజల్లో అవగాహన ముఖ్యం

-ఢిల్లీలో పండగ కాలుష్యంపై సుప్రీం



న్యూఢిల్లీ: అక్టోబర్ 12 (మహాప్రభ)

మతానికి, బాణసంచా కాల్చడానికి సంబంధం ఏమిటని ఓ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో పండగ సీజన్‌లో వాయు కాలుష్యం పెరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేసిన ధర్మాసనం, మత పరమైన నమ్మకాలను, పర్యావరణ ఆందోళనను పరిగణనలోనికి తీసుకొని సమతుల్య దృష్టితో కేసును విచారిస్తామని పేర్కొన్నది. ఈ కేసులో అమికస్ క్యూరీగా వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్ మాట్లాడుతూ ఏటా టపాసులు కాల్చే సంప్రదాయం పెరుగుతూనే ఉందన్నారు.'తమ పేరు మీద కాల్చే బాణసంచా వల్ల పిల్లలు సతమతమవుతూ అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిస్తే దేవుళ్లు దిగ్భ్రాంతి చెందుతారు' అని ఆమె వ్యాఖ్యానించారు. దీనిపై సీజేఐ సూర్యకాంత్ స్పందిస్తూ 'మతాచారాలను మేం గాయపరచం. ప్రజలు ఆత్మ పరిశీలన చేసుకోవడం అన్నిటికన్నా ఉత్తమమైన పద్ధతి. వాళ్లకు ఆ అవగాహన పెరిగేలా మీరు చర్యలు తీసుకోవచ్చు' అని అవగాహన పెంచాల్సిన అవసరాన్ని, ఉత్సవాలను బాధ్యతగా జరుపుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. దీనికి అర్పితా సింగ్ బదులిస్తూ దురదృష్టవశాత్తు ఏటా ఇదే వాదనలు ఎన్నో వింటూ అవుతున్నాయని..అమల్లో మాత్రం చాలా తక్కువ పురోగతి ఉందని కోర్టు దృష్టికి తెచ్చారు. హానికరమైన బాణసంచా అమ్మకాలపై నియంత్రణ విధించడాన్ని, నిర్దిష్ట విభాగాలకు చెందిన బాణసంచా మాత్రమే మార్కెట్లో అందుబాటులో ఉండేలా చూసే అంశాన్ని పరిశీలించాలని కోర్టు ప్రతిపాదించింది. నిర్దిష్ట సమయంలో బాణసంచా కాల్చడాన్ని తగ్గించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వారిలో అవగాహన పెంచే కర పత్రాలను ప్రచురించాలని సూచించింది. దీనిపై అర్పితా స్పందిస్తూ నిబంధనల అమల్లో లోపాలను ఎత్తి చూపుతూ వాటి అమలు గురించి ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. వాయు నాణ్యత నిర్వహణ అథారిటీకి ఈ సూచనలను పంపాలని కోర్టు తెలిపింది.

ఓట్ల దొంగతనంలో సీఈసీ ప్రధాన నేరస్థుడు కాదు

న్యూఢిల్లీ: అక్టోబర్ 12 (మహాప్రభ)

ఓట్ల దొంగతనం లో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ప్రధాన నేరస్థుడు కాదని లోక్‌సభ లో కాంగ్రెస్‌పక్ష నాయకుడు, ఎంపీ రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పుడు సీఈసీ రాజీనామా చేసి అప్రూవర్‌గా మారాలని కోరారు. సీఈసీ వెనుక ఉండి ఈ పని చేయించిన అసలు నేరస్థులను బయటపట్టడం కోసం తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అప్రూవర్‌గా మారితే ప్రతిపక్షాలు సీఈసీని క్షమించే అవకాశం కూడా ఉందని రాహుల్‌గాంధీ అన్నారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతాయని, భారీగా భద్రతా బలగాలను మోహరించడం, నిరసనకారులపై అణచివేత చర్యలు చేపట్టడం ద్వారా ప్రభుత్వం సీఈసీని కాపాడటానికి ఎలా ప్రయత్నిస్తుందో స్పష్టమవుతోందని అన్నారు. సీఈసీకి మీరు ఇచ్చే సలహా ఏమిటని మీడియా అడుగగా.. 'మీరు అప్రూవర్‌గా మారిపోండి. మీరు ఒక నేరం చేశారు. కానీ నిజాయితీగా చెప్పాలంటే మీరు ప్రధాన నేరస్తులు కాదు. మీరు ఒక తప్పు చేశారు నిజమే. కానీ ఆ తప్పు వెనుక ఉన్న సూత్రధారులు మీరు కాదు. మీరు చేసిన పనికి కారణమైన వారి కోసమే మేం ప్రయత్నిస్తున్నాం' అని సీఈసీని ఉద్దేశించి రాహుల్‌గాంధీ అన్నారు. ఇంకా మాట్లాడుతూ.. 'మీకు ఇది చాలా సులభం. రాజీనామా చేసి తప్పుకోండి అంతే చాలు. ఎలాంటి సమస్యా ఉండదు. అలా చేస్తే బహుశా మేము మిమ్మల్ని క్షమించవచ్చు కూడా. ఎందుకంటే అది దేశానికి, రాజ్యాంగానికి చేసే సేవ అవుతుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, శ్రీ అదానీల ఒత్తిడి వల్లనే మీరు అలా చేశారని మాకు తెలుసు' అన్నారు. సీఈసీ ఎదుర్కొంటున్న ఒత్తిడి ఎలాంటిదో తమకు అర్థమైందని చెప్పారు. తాము క్షమించే గుణం ఉన్నవాళ్లమని, క్రూరులం కాదని రాహుల్‌గాంధీ అన్నారు. కానీ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చెప్పారు. ఓట్ల దొంగతనంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు ప్రతిపక్షాల ర్యాలీకి ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

నౌకపై దాడి.. ఇద్దరు భారతీయుల గల్లంతు



న్యూఢిల్లీ: అక్టోబర్ 12 (మహాప్రభ)

హొర్ముజ్ జలసంధిలో ఎంటీ పెట్రో డాల్ఫిన్ నౌకపై ఆదివారం దాడి జరిగింది. ఇందులో 11 మంది భారతీయ నావికులున్నారు. 9 మందిని రక్షించగా ఇద్దరు గల్లంతయ్యారు. ఒమన్‌లోని సోహార్ నౌకాశ్రయం సమీపంలో నికరగువ జెండాతో ప్రయాణిస్తున్న ఈ నౌకపై డ్రోన్ దాడి జరిగినట్టు సమాచారం. గల్లంతైన వారి కోసం స్థానిక సంస్థలతో కలిసి గాలిస్తున్నట్టు ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది.మరోవైపు మార్షల్ ఐస్‌లాండ్ జెండాలతో ప్రయాణిస్తున్న ఎంటీ వాల్దెరా నౌకపై కూడా క్షిపణి దాడి జరిగిందని తెలుస్తున్నది. ఆ నౌకలోనూ 11 మంది భారత నావికులున్నారని, వారి భద్రతపై ఆరా తీస్తున్నట్టు కేంద్రమంత్రి సర్బానంద వెల్లడించారు. ఈ దాడులకు పాల్పడింది ఎవరనేది ఇంకా తెలియరాలేదు. ఈ దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. పౌర నౌకలు, ఇంధన నౌకలపై దాడులను నిలిపివేయాలని సూచించింది.

పాకిస్థాన్‌లో ఆర్మీ శిక్షణ విమానం కూలి ఇద్దరు పైలట్లు మృతి



ఇస్లామాబాద్ అక్టోబర్ 12 (మహాప్రభ)

పాకిస్థాన్‌లో ఇద్దరు ఆర్మీ పైలట్లు మృతిచెందారు. శిక్షణ విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో అదికూలింది. బలోచిస్తాన్ రాజధాని క్వెట్టా ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు పాక్ ఆర్మీ చెప్పింది. పాకిస్థాన్ ఆర్మీ ఏవియేషన్‌కు చెందిన ముషాక్ శిక్షణ విమానం కూలినట్లు అధికారులు చెప్పారు. పైలట్లు మేజర్ హుస్నైన్ షెహజాద్ హుమయున్, ఇన్‌స్ట్రక్టర్ కెప్టెన్ అబ్దుల్ సమద్ ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. దేశాధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ ఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. జూన్ నెలలో పాకిస్థాన్ ఆర్మీ ఏవియేషన్‌కు చెందిన ఎంఐ-17 హెలికాప్టర్ .. ముజాఫరాబాద్‌లో కూలిన ఘటనలో సిబ్బంది మొత్తం మృతిచెందిన విషయం తెలిసిందే.

పాక్‌లో ముదురుతున్న రాజకీయ సంక్షోభం..

- ఖైబర్ పఖ్తున్‌ఖ్వా గవర్నర్ ఇంటికి నిప్పు..!



న్యూఢిల్లీ: అక్టోబర్ 12 (మహాప్రభ)

పాకిస్థాన్ లో రాజకీయ సంక్షోభం తీవ్రరూపం దాలుస్తున్నది. ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్ లో అత్యవసర పరిస్థితి విధించడంతో మొదలైన నిరసనలు హింసాత్మకంగా మారాయి. నిరసనకారులు గవర్నర్ హౌస్ కు నిప్పుపెట్టారు. గవర్నర్ ఇల్లు మంటల్లో చిక్కుకున్న దృశ్యాలు సోషల్‌మీడియా లో చక్కర్లు కొడుతున్నాయి. మరోవైపు పలు నగరాల్లో పోలీసులు కాల్పులు జరుపుతున్నట్లుగా ఉన్న వీడియోలు కలకలం రేపుతున్నాయి.పరిస్థితి అదుపు తప్పుతుండటంతో రాష్ట్రంలో శాంతిభద్రతలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జైలులో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ నేతృత్వంలోని ప్రావిన్షియల్ ప్రభుత్వాన్ని పక్కనపెడుతూ కేంద్ర ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించింది. దాంతో ఆదివారం పెద్దసంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు. ఇస్లామాబాద్ వరకు పీటీఐ తలపెట్టిన ర్యాలీకి కూడా భద్రతాచర్యలతో ఆటంకం ఏర్పడింది. అయితే గవర్నర్ హౌస్‌కు మంటలు ఎలా అంటుకున్నాయి..? ఎంతమేర ఆస్తి నష్టం జరిగింది..? ఎవరైనా ప్రాణాలు కోల్పోయారా..? అనే వివరాలు ఇంకా తెలియరాలేదు. ప్రభుత్వ అణచివేత చర్యల్లో భాగంగా స్వాబీలో 59 మంది పీటీఐ కార్యకర్తలను, ఖైబర్ జిల్లాలో మరో ఆరుగురిని అరెస్టు చేసినట్లు స్థానిక మీడియా తెలిపింది. మాజీ ముఖ్యమంత్రి సోహైల్ అఫ్రిది, పీటీఐ ప్రావిన్షియల్ అధ్యక్షుడు జునైద్ అక్బర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రావిన్స్‌లోని ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారులపై భద్రతా బలగాలను మోహరించారు. స్వాబీలో మొబైల్ ఫోన్, పీటీసీఎల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసినట్లు వార్తలు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ప్రావిన్షియల్ పాలనపై పట్టు సాధించేందుకు చర్యలు చేపట్టిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. గవర్నర్ పాలన విధించడాన్ని ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని అభివర్ణించాయి.

ఇక దేశమంతా జంతర్ మంతర్ అవుతుంది!

- జంతర్ మంతర్ గుర్తింపు రద్దుపై అభిజీత్ దీప్కే ఆగ్రహం
- నిరసనలంటేనే కేంద్రానికి సమస్య అంటూ విమర్శలు
- ప్రజాస్వామ్యాన్ని కూడా రద్దు చేస్తారా అని మోదీపై ప్రశ్న
- నిరసనలకు మూడు కొత్త వేదికలను గుర్తించిన ఢిల్లీ పోలీసులు
- ఎస్ఐఆర్ వివాదంపై జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ప్రతిపక్షాల డిమాండ్
- జంతర్ మంతర్ వద్ద కట్టుదిట్టమైన భద్రత.. నిరసనకారుల అరెస్టులు



న్యూఢిల్లీ:
ఢిల్లీలో నిరసనలకు వేదికగా ఉన్న జంతర్ మంతర్ గుర్తింపును రద్దు చేయడంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక దేశమంతా జంతర్ మంతర్ అవుతుందని ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రజలు నిరసన తెలపడం కేంద్రానికి సమస్యగా మారిందని విమర్శించారు. జంతర్ మంతర్ హోదాను రద్దు చేసిన ప్రధాని మోదీ, రేపు ప్రజాస్వామ్యాన్ని కూడా రద్దు చేస్తారా అని ప్రశ్నించారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. నిరసనల కోసం రామ్‌లీలా మైదానం, బురారీ మైదానం, సీబీడీ మైదానాలను కొత్త వేదికలుగా గుర్తించారు. మరోవైపు, ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) వివాదంపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు, సీజేపీ ఆందోళనలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద భద్రతను పెంచి, నిరసనకారులను పోలీసులు అరెస్టు చేస్తున్నారు.

ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు
తమిళనాడు గవర్నర్‌గా రాజేంద్ర అర్లేకర్
కేరళకు ఓం ప్రకాశ్ మాథుర్ బదిలీ
ఒడిశా గవర్నర్‌గా బ్రజ్ మోహన్ నియామకం
కర్ణాటకకు సుధా యాదవ్ ఎంపిక
ఉత్తరాఖండ్ గవర్నర్‌గా ధాల్ సింగ్ బిసేన్
సిక్కిం గవర్నర్‌గా దుష్యంత్ గౌతమ్
ఆరు రాష్ట్రాల్లో గవర్నర్ల బాధ్యతల్లో మార్పులు



న్యూఢిల్లీ:
ఆరు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కేరళ గవర్నర్‌గా ఉంటూ తమిళనాడుకు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు తమిళనాడు పూర్తి స్థాయి గవర్నర్‌గా బాధ్యతలు అప్పగించారు. సిక్కిం గవర్నర్‌గా ఉన్న ఓం ప్రకాశ్ మాథుర్‌ను కేరళకు బదిలీ చేశారు. ఇక ఒడిశా గవర్నర్‌గా మాజీ ఎంపీ బ్రజ్ మోహన్‌ను నియమించారు. మాజీ ఎంపీ సుధా యాదవ్‌కు కర్ణాటక గవర్నర్ బాధ్యతలు అప్పగించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ధాల్ సింగ్ బిసేన్‌ను ఉత్తరాఖండ్ గవర్నర్‌గా నియమించారు. బీజేపీ మాజీ నేత దుష్యంత్ గౌతమ్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. తాజా నియామకాలతో ఆరు రాష్ట్రాల్లో గవర్నర్ల బాధ్యతల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి.

మహిళలకు 50 శాతం సీట్లు

మొదటి తరువాయి

పార్టీ కార్యాలయంలో సంప్రదాయబద్ధంగా పండుగ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని కవిత పేర్కొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర పార్టీలు మహిళా రిజర్వేషన్లను అమలు చేసినా, చేయకపోయినా తమ పార్టీ మాత్రం మహిళలకు సగం సీట్లు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు రాజకీయ ప్రాతినిధ్యం ఎంతో అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని కవిత అన్నారు. ప్రతి ఒక్కరూ బతుకమ్మ పాటలను నేర్చుకుని, వాటిని భావితరాలకు అందించాలని సూచించారు. తనకు బతుకమ్మ పండుగ అంటే ఎంతో ఇష్టమని పేర్కొంటూ, గౌరమ్మ ఆశీస్సులతో తెలంగాణ ఆడబిడ్డలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

సౌదీపై ఎడతెగని దాడులు

మొదటి తరువాయి



మరో 11 మంది గాయపడినట్లు సౌదీ ప్రభుత్వం వెల్లడించింది. దాడుల వల్ల విమానాశ్రయంలోని ప్యాసింజర్ టెర్మినల్‌లో చెలరేగిన మంటలను అదుపు చేసినట్లు పేర్కొంది. మరోవైపు సౌదీ ఇంధన దిగ్గజం అరామ్‌కోకు చెందిన రెండు కేంద్రాలపై కూడా దాడులు చేసినట్లు హౌతీలు ప్రకటించారు. దశాబ్దకాలంలో సౌదీ భూభాగంపై జరిగిన అత్యంత ఘోరమైన దాడుల్లో ఆదివారం హౌతీలు చేసిన దాడి ఒకటి. సౌదీ రాజధానిలోని రవాణా కేంద్రాలను తమ దళాల యుద్ధక్షేత్రంగా హౌతీలు అభివర్ణించారు. వాటిపై ఇంకా దాడులు కొనసాగిస్తామని హెచ్చరించారు. అలా ప్రకటించిన కొద్ది గంటలకే కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఓ క్షిపణి తాకిందని, అక్కడ మంటలు చెలరేగాయని సౌదీ సంకీర్ణ దళాలు వెల్లడించాయి. మరో క్షిపణిని గాలిలోనే తమ దళాలు అడ్డుకున్నాయని పేర్కొంది. దమ్మామ్‌లోని కింగ్ ఫహద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌పై డ్రోన్‌ను కూల్చేశామని తెలిపింది. అలాగే సోమవారం తెల్లవారుజామున, దక్షిణ సౌదీ నగరంలోని ఖమీస్ ముషైత్ సైనిక స్థావరం వైపు దూసుకొచ్చిన హౌతీ బాలిస్టిక్ క్షిపణిని కూడా అడ్డుకుని, ఉంటుందని వెల్లడించారు. సదస్సుకు హాజరైన అంతర్జాతీయ ప్రతినిధుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, అయితే ముప్పు పూర్తిగా తొలగిపోయిందని భావించరాదని సూచించారు.

ఐసీసీలో ముగ్గురు భారతీయులు

రియాద్‌లో ఉన్న కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన దాడిలో గాయపడిన ముగ్గురు భారతీయులు ప్రస్తుతం ఐసీసీలో చికిత్స పొందుతున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయం సోమవారం వెల్లడించింది.

దద్దరిల్లిన ఢిల్లీ

రాహుల్ గాంధీ నేతృత్వంలో సుప్రీంకోర్టు దిశగా భారీ ర్యాలీ
సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
ఓటర్ల జాబితా సవరణల్లో అక్రమాలపై న్యాయపరమైన చర్యలు కోరిన విపక్షాలు
బారికేడ్లతో ర్యాలీని అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు
కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమి పార్టీల నేతల భాగస్వామ్యం
సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలిసేందుకు విపక్ష నేతల యత్నం
పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
వీధి నిరసనతో పాటు న్యాయపోరాటానికి కాంగ్రెస్ సిద్ధం





న్యూఢిల్లీ,
కాంగ్రెస్ పార్టీ చేపట్టిన భారీ ర్యాలీతో దేశ రాజధాని ఢిల్లీ రాజకీయంగా వేడెక్కింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇండియా కూటమి నేతలు 'చలో ఢిల్లీ--మార్చ్ ఫర్ డెమోక్రసీ' నినాదంతో సుప్రీంకోర్టు దిశగా ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ర్యాలీ సుప్రీంకోర్టు వైపు సాగుతుండగా భగవాన్ దాస్ రోడ్డు వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు నిరసనకారులను అడ్డుకున్నాయి. దీంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఓటు హక్కును పరిరక్షించాలని, సీఈసీ రాజీనామా చేయాలని నినాదాలు చేస్తూ కార్యకర్తలు ముందుకు సాగేందుకు ప్రయత్నించారు. ర్యాలీకి ముందు నుంచే కానాట్ ప్లేస్, మండీ హౌస్ పరిసరాల్లో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు గుమిగూడారు. ఈ నిరసనలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు తదితరులు పాల్గొన్నారు. ఇండియా కూటమిలోని వివిధ పార్టీల నాయకులు కూడా నిరసనకు మద్దతు తెలిపారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ర్యాలీలో పాల్గొనడంతో కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించింది. మరోవైపు, ఎన్నికల వ్యవహారంపై తమ అభ్యంతరాలను వివరించేందుకు ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను కలిసేందుకు ప్రయత్నించారు. అయితే, ఈ అంశాలు ఇప్పటికే న్యాయస్థానం పరిధిలో ఉన్నందున రాజకీయ పార్టీల ప్రతినిధి బృందాన్ని ప్రత్యక్షంగా కలవడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. సమస్యపై న్యాయపరమైన పరిష్కారం కోరేవారు పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని సూచించారు. చట్ట ప్రకారం పిటిషన్లను పరిశీలిస్తామని పేర్కొన్నారు. సీజేఐని కలిసి వినతిపత్రం సమర్పించాలన్న ప్రయత్నం ఫలించకపోవడంతో, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు కథనం పేర్కొంది. వీధుల్లో నిరసనలతో పాటు న్యాయస్థానంలో పిటిషన్ ద్వారా కూడా ఎన్నికల వ్యవహారంపై ఒత్తిడి పెంచేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఓటర్ల జాబితాల సవరణ, ఎన్నికల సంఘం పనితీరుపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న అభ్యంతరాలు తాజా రాజకీయ పరిణామాలతో మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

ఇది మరో స్వాతంత్ర్య పోరాటం

మొదటి తరువాయి

ఓట్ .. డెస్ ' ఆందోళనలో భాగంగా ఢిల్లీ తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడారు. అనాడు స్వాతంత్ర్యం కోసం మైదాన్ గో బ్యాక్ ఉద్యమం సాగింది, ఇప్పుడు ఓటు హక్కు కోసం జ్ఞానేశ్ గో బ్యాక్, ఎస్ఐఆర్ గో బ్యాక్ నినాదాలతో ఉద్యమించాల్సిన అవసరం వచ్చిందని చెప్పారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ముందుపెట్టి, ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని సీఎం ఆరోపించారు.

గతంలోనూ ప్రత్యేక సమగ్ర ఓట్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 1950లో జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో ఈ ప్రక్రియ ద్వారా ఓటు హక్కు లేనివారికి ఓటు హక్కు కల్పించాలని సీఎం గుర్తు చేశారు. తర్వాత ఇందిరా గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వాల కాలంలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని గుర్తు చేశారు. అయితే, గతంలో ఓట్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన వారిని చేర్చడపైనే ప్రధానంగా దృష్టి పెట్టేవారని అన్నారు. ఇప్పుడు మోడీ, అమిత్ షా పాలనలో మాత్రం ఇప్పటికి ఓటు హక్కు ఉన్నవారిని పేర్లను తొలగించేయత్నం జరుగుతోందని సీఎం మండిపడ్డారు. రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ, నార్కొటిక్స్ విభాగం వంటి సంస్థలను ఉపయోగించుకుందని, ఇప్పుడు వాటితో రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోవడం కష్టమవుతోందనే ఉద్దేశంతో ఎస్ఐఆర్‌ను తెరపైకి తెచ్చారని సీఎం విమర్శించారు. ఈసీఐ ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ముందుపెట్టి మోడీ ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని నడిపిస్తోందని ఆరోపించారు.

పారదర్శకత కోసమే నూతన ఎన్నికల సంఘంలో మార్పులు గతంలో ఎన్నికల సంఘం ఈసీ కమిషనర్ నేతృత్వంలో పనిచేసేదని, అయితే, ఈ సంస్థలో మరింత పారదర్శకత తీసుకువచ్చేందుకు ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు ఉన్న సమయంలో ముగ్గురు కమిషనర్ విధానాన్ని తీసుకువచ్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధాన ప్రతిపక్ష నేత భాగస్వామ్యంతో నియామక ప్రక్రియ సాగేదన్నారు. మోడీ ప్రభుత్వం 2023లో ఈ విధానాన్ని మార్చి, కమిషనర్ల నియామక ప్రక్రియలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర హోంమంత్రిని చేర్చారని ఆరోపించారు. జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమించే సమయంలోనే రాహుల్‌గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సోషల్ మీడియాలో బీజేపీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టేవారిని లక్ష్యంగా చేసుకుని వారి ఓటు హక్కులను తొలగించే యోచనలో ఉందని సీఎం విమర్శించారు. ఈ ప్రమాణాన్ని తొలత గుర్తించి దేశ ప్రజల దృష్టికి తీసుకువచ్చింది రాహుల్‌గాంధీయేనని సీఎం వెల్లడించారు. ప్రతిపక్ష పార్టీలే కాకుండా అధికార పక్షంలో ఉన్న బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి వంటి వారు కూడా గొంతెత్తారని వ్యాఖ్యానించారు. జ్ఞానేశ్ కుమార్ నియామకంలో ఎలాంటి కుట్ర లేదని మోడీ, అమిత్ షాలు భావిస్తే, ఆయనను తొలగించాలనే డిమాండ్‌పై ఎందుకు స్పందించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో జరుగుతున్న చర్యల వల్ల రాజకీయమాక అత్తి పొందుతున్నది బీజేపీ మాత్రమేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓటర్ల జాబితా సవరణలో పూర్తి పారదర్శకత ఉండాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని సీఎం డిమాండ్ చేశారు ఖిఎఱ్వ: 2014లో దేశంలో ఉన్న 81 కోట్ల మంది ఓట్లు, 2019లో 91 కోట్లకు, 2024 నాటికి 97 కోట్లకు చేరిందని, అయితే 2026లో ఇప్పటికి 13 కోట్లు ఓట్లను తొలగించారని ఆరోపించారు. ఈ తొలగించే ఓట్లు సంఖ్యను 20 కోట్లకు పెంచే కుట్ర ప్రయత్నం జరుగుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు ఖిఎఱ్వ: 2014లో దేశ జనాభా ఎంత? ప్రస్తుతం ఎంత? అనే వివరాలను పరిశీలించాలన్నారు. జనాభా పెరుగుతున్నప్పుడు ఓట్ల సంఖ్య తగ్గడానికి కారణమేంటని సీఎం ప్రశ్నించారు. దీనికి ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించాలని కోరారు. రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలు ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు.

ఓట్లు ఉన్నవారు.. లేనివారంటూ రెండు వర్గాలా?

దేశంలో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు హక్కు లేనివారనే రెండు వర్గాలను సృష్టించే పరిస్థితి ఏర్పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను శ్రీమంతులు, పేదలు అనే వర్గాలుగా విడదీసి, పేదల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని సీఎం ఆలోపించారు. ఓటు హక్కును తొలగించడం ద్వారా కొన్ని వర్గాలను ప్రజలను రెండో తరగతి పౌరులుగా మార్చే ప్రయత్నాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏసీసీ పరిశీలకులు సచిన్ సావంత్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణుల పరీక్షలు



సియోల్:
ఉత్తర కొరియా తన ఆయుధ సామర్థ్యాన్ని పెంచుకునే ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా పలు బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించినట్లు దక్షిణ కొరియా సైనిక వర్గాలు వెల్లడించాయి. తూర్పు సముద్ర జలాల దిశగా ఈ ప్రయోగాలు జరిగినట్లు తెలిపాయి. కొరియా దేశాల మధ్య ఇప్పటికే ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. దక్షిణ కొరియా సంయుక్త దళాల ప్రతినిధి జాంగ్ డో యుంగ్ వివరాల ప్రకారం.. ఉత్తర కొరియా రాజధాని ప్యోంగ్యాంగ్ నుంచి క్షిపణులను ప్రయోగించినట్లు గుర్తించారు. ఆ దేశం గత కొన్నేళ్లుగా ప్రధాన విమానాశ్రయాన్ని కీలక క్షిపణి ప్రయోగ కేంద్రంగా ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. పరీక్షించిన క్షిపణుల్లో ఒకటి సుమారు 900 కిలోమీటర్లకు పైగా ప్రయాణించినట్లు జాంగ్ వెల్లడించారు. అయితే ఎన్ని క్షిపణులను గుర్తించారన్న విషయాన్ని ఆయన స్పష్టం చేయలేదు. జపాన్ ఉప రక్షణ మంత్రి తకాషి కోయరి వెల్లడించిన వివరాల ప్రకారం.. 17 నిమిషాల వ్యవధిలో రెండు క్షిపణులను గుర్తించారు. వాటిలో మొదటిది సుమారు 220 కిలోమీటర్లు, రెండోది దాదాపు 910 కిలోమీటర్లు ప్రయాణించినట్లు అంచనా వేశారు. ఈ క్షిపణులు జపాన్ ప్రత్యేక ఆర్థిక మండలికి వెలుపల ఉన్న సముద్ర జలాల్లో పడినట్లు సమాచారం. ఈ ప్రయోగాల వల్ల విమానాలు, నౌకలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని జపాన్ అధికారి తెలిపారు. ఉత్తర కొరియా హైపర్‌సోనిక్ ఆయుధాన్ని పరీక్షించి ఉండవచ్చని జపాన్ వర్గాలు అనుమానిస్తున్నాయి. అయితే ఈ అంశంపై స్పష్టమైన నిర్ధారణ వెలువడలేదు. అణ్వాయుధాలను ప్రయోగించగల సామర్థ్యాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు ఉత్తర కొరియా చాలాకాలంగా ప్రయత్నిస్తోంది. తాజా క్షిపణి పరీక్షల నేపథ్యంలో ప్రాంతీయ భద్రత, కొరియా దేశాల మధ్య సంబంధాలపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

రైతుల కన్నా బీరు ఫ్యాక్టరీలే ముఖ్యమా?

మొదటి తరువాయి

మొదలయ్యాయని ఆరోపించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో తాగునీరు, సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ మద్యం కంపెనీలకు నీటిని కేటాయిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కోట్లాది మంది ప్రజలు, రైతుల అవసరాల కంటే బీరు ఫ్యాక్టరీలపైనే ప్రభుత్వానికి ఎక్కువ ప్రేమ ఉందని విమర్శించారు. పంటలకు నీరు అందించకుండా బీర్ల ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై సమావేశం ఉందని చెబుతూ ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లారని పేర్కొంటూ.. రేవంత్‌రెడ్డికి రైతులు ముఖ్యమా, రాజకీయాలు ముఖ్యమా అని ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రభావంపై తొమ్మిది నెలలుగా హెచ్చరికలు వస్తున్నప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదని హరీశ్‌రావు ఆరోపించారు. నీటిని ముందుగానే ఎత్తిపోసి నిల్వ చేసుకోలేదని, విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇతర రాష్ట్రాల మాదిరిగా ముందస్తు కొనుగోలు ఒప్పందాలు చేసుకోలేదని విమర్శించారు. బొగ్గు నిల్వలు సమకూర్చుకోకపోవడం, విద్యుత్ కొనుగోళ్లపై ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే కోతలు ఏర్పడ్డాయని అన్నారు. రాష్ట్రంలో ఆరు నుంచి ఏడు గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని, దీంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రకృతి కారణంగా వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కరువు పరిస్థితులకు కారణమని ఆరోపించారు. తెలంగాణ నుంచి కృష్ణా, గోదావరి నదులు ప్రవహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి నీటిని వదిలిపెడుతుంటే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటిని ఒడిసిపట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. పట్టిసీమ ద్వారా 500 టీఎంసీల నీటిని ఎత్తిపోశానని చంద్రబాబు సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లిస్తున్నారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సింగూరు ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తామనే పేరుతో 29 టీఎంసీల నీటిని ఖాళీ చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. నీటి నిర్వహణ, విద్యుత్ సరఫరా, రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఇవన్నీ బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేసిన ఆరోపణలు కాగా, వీటిపై ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

నూతన వధూవరులను ఆశీర్వదించి ఆల్లగడ్డ టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి.



శిరివెళ్ళ.అక్టోబర్ 12 (మహాప్రభ)
శిరివెళ్ళ మండల కేంద్రంలోని భూమా కుటుంబ అభిమాని వసీం, వలిమ ఫంక్షన్ కు నంద్యాల పట్టణంలోని రాజారెడ్డి ఫంక్షన్ హాల్ లో హాజరై నూతన వధూవరు లను ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యనిర్వహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శిరివెళ్ల మండల టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి వధూవరులను ఆశీర్వదించారు. ఏర్పాటు చేసిన విందు భోజనా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించండి.

-రద్దు చేసిన 26 దళిత సంక్షేమ పథకాలను పునఃప్రారంభించాలి.
-ఎన్ఎఫ్ఎస్టిసీ పథకం కొనసాగించాలే చర్యలు తీసుకొండి.
-రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కి వినతి పత్రం అందించిన మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి



ఒంగోలు. అక్టోబర్ 12 (మహాప్రభ)
కేంద్ర, రాష్ట్రల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ రాష్టానికి ఎస్సి కార్పొరేషన్ నిధులను తక్షణమే విడుదల చేయాలని మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి విజ్ఞప్తి చేశారు. సోమవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు బాల వీరాంజనేయులు ను ఒంగోలు పట్టణంలో తన స్వగృహులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దస్తగిరి ఒంగోలు నుంచి నంద్యాల జిల్లా మీడియా ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడుతూ గత ప్రభుత్వం రద్దు చేసిన 26 దళిత పథకాలను ప్రవేశపెట్టాలని కోరామన్నారు. మరి ముఖ్యంగా బ్యాంకు లింకేజీ భూమి కొనుగోలు పథకం ఎన్ఎస్ఎఫ్ డిసి పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కేశవుడు, మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు స్వామి దాసు తదితరులు పాల్గొన్నారు.

నూతన దుకాణం ప్రారంభం

మన పాపన్నపేటలో విద్యుత్ వాహనాలు



పాపన్నపేట, అక్టోబర్ 12(మహా ప్రభ)
మన పాపన్నపేటలో విద్యుత్ ఛార్జింగ్ సహాయంతో ప్రయాణించే ద్విచక్ర వాహనాలు అందుబాటు లోకి వచ్చాయి. మండల కేంద్రం పాపన్నపేటలో ఠాణా ఎదురుగా అలీ బ్రదర్స్ సజాద్,అహ్మద్ అలీ ఏర్పాటు చేసిన నూతన ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహన దుకాణాన్ని సోమవారం ప్రారంభించారు. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,నాయకులు..శ్రీకాంతప్ప,నిటలాక్షప్ప,ఖలీమ్,ఆకుల శ్రీనివాస్,గౌస్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు

టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లకు మారపు మల్లయ్య



దేవరకొండ అక్టోబర్ 12 (మహాప్రభ)
తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకగా ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సంబరాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లకు మారపు మల్లయ్య పిలుపునిచ్చారు. ఈనెల 12 నుండి 18వ తేదీ వరకు బతుకమ్మ వేడుక సంబరాలను వైభవంగా నిర్వహించేందుకు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లకుమారపు మల్లయ్య మాట్లాడుతూ చారిత్రక సంస్కృతి సంప్రదాయాలకు విశ్వవ్యాప్తంగా కృషి చేస్తారని అన్నారు.రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు దేవరకొండ నియోజకవర్గంలోని టిఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు. కార్యకర్తలు బతుకమ్మ పండుగ సంబరాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఊరంతా వాడవాడలో బతుకమ్మ పాటలు ఆటలు ఉత్సాహంగా జరుపుకోవాలని వివరించారు. తెలంగాణ ప్రత్యేక సంస్కృతిని భావితరాలకు అందించటం లో బతుకమ్మ పండుగను విశిష్ట ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు

ప్రజావాణిలో సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

సమాచార హక్కు చట్టం పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రం: ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్



దేవరకొండ అక్టోబర్ 12 (మహాప్రభ)
ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను, జవాబుదారితనాన్ని పెంపొందించేలా సమాచార హక్కు చట్టం-2005ను కచ్చితంగా అమలు చేయాలని కోరుతూ ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ తియాన్ మావికి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డా. కిషన్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రం లాంటిదని, ప్రభుత్వ విధివిధానాలపై, పాలనపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో చట్టంలోని సెక్షన్ 4(1)ఎ ప్రకారం 17 అంశాలు మరియు సెక్షన్ 2(హెచ్) ప్రకారం విధిగా ఆర్టీఐ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్యాలయంలో ఏపీఐఓ (ఎ. పి. ఐ ఓ), పీఐఓ (పి. ఐ' ఓ), అప్పిలేట్ అధికారుల పేర్లను, ఫోన్ నెంబర్లను ఎప్పటికప్పుడు మార్పుచేర్పులతో ప్రదర్శించాలని, ఇన్వర్డ్, అవుట్వర్డ్ రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన కోరారు.
దేశ ప్రజలకు ప్రభుత్వ శాఖల సమాచారాన్ని పారదర్శకంగా అందించే ఉద్దేశంతో పార్లమెంటు చట్టం ద్వారా 2005 అక్టోబర్ 12 నుండి ఇది అమల్లోకి వచ్చింది. ప్రభుత్వ పాలనలో జవాబుదారితనాన్ని పెంచి, అవినీతిని అరికట్టడంలో ఈ చట్టం కీలకపాత్ర పోషిస్తోంది. పౌరులు ఎవరైనా ప్రభుత్వ రంగ సంస్థలు లేదా శాఖల నుంచి నిర్ణీత కాలపరిమితిలోగా సమాచారాన్ని పొందేలా ఈ చట్టం పూర్తి హక్కు కల్పిస్తోంది. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి నేటితో 21 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వినతిపత్రం అందజేయడం విశేషం.
ఈ కార్యక్రమంలో ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి పులిజాల గోవర్ధన్, నాయకులు లవుడి భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులపై పోలీసు అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలి జిల్లా ఎస్పీ

-సునిత రెడ్డి, ఐపీఎస్.,
-సోమవారం ప్రజావాణిలో 10 ఫిర్యాదుల స్వీకరణ



వనపర్తి అక్టోబర్ 12 మహాప్రభ
ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 10 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., కి ఫిర్యాదులు అందించారు.
ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు.
దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదుల్లో
01, భార్యాభర్తల గొడవ
02, భూతగాదాల ఫిర్యాదులు
07, పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

దేవరకద్రలో ఆధ్యాత్మిక శోభ..

-గాయత్రీ దేవిగా భక్తులకు కనువిందు చేసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత



దేవరకద్ర, నియోజకవర్గం అక్టోబర్ 12 మహాప్రభ
దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో శరన్నవరాత్రుల వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. స్థానిక శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు సర్వాంగ సుందరంగా అలంకరించబడిన గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారికి నిష్టాసూర్వకంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. సకల మంత్రాలకు మూలమైన గాయత్రీ దేవి రూపంలో అమ్మవారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని భక్తులు భావిస్తున్నారు. తెల్లవారుజాము నుంచే ఆలయానికి పోటెత్తిన భక్తజనం.. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించారు.ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, సువాసన వెదజల్లే తాజా పూలతో అత్యంత మనోహరంగా అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ దివ్య వేడుకల్లో స్థానిక ప్రముఖులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తరించారు

శ్రీదేవి శరణ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం!!



వనపర్తి అక్టోబర్ 12 మహాప్రభ
శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం నందు శ్రీదేవి శరన్నవరాత్రులు ప్రారంభము సందర్భంగా మొదటి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనము ఇస్తున్నారు సాయంకాలము 6 గంటలకు కుంకుమార్చన తదుపరి సుహాసిని పూజ తదుపరి బతుకమ్మ తదుపరి మహా మంగళహారతి తీర్థ ప్రసాదములు వితరణ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు రాగలరు ప్రముఖ వ్యాపారవేత మారం బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు



అటవీ ప్రాంతం నుంచి అక్రమ ఇసుక తరలింపు.. ట్రాక్టర్ పట్టివేత

--యాచారం బీట్‌లో అటవీ శాఖ అధికారుల దాడి



గాంధారి:అక్టోబర్ 12 (మహాప్రభ)
అటవీ పరిధిలోని యాచారం బీట్, కంపార్ట్‌మెంట్ నంబర్ 466/1 అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం రాత్రి అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. యాచారం గ్రామానికి చెందిన ప్యారం సాయిలు తన ట్రాక్టర్‌లో ఇసుక నింపుకొని అటవీ ప్రాంతం నుంచి తరలిస్తుండగా అటవీ సిబ్బంది గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్‌ను గాంధారి అటవీ కార్యాలయానికి తరలించారు.అటవీ ప్రాంతం నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలించడం అటవీ చట్టాల ప్రకారం నేరమని, ఈ ఘటనపై నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని అటవీ క్షేత్ర అధికారి రమేష్ తెలిపారు. అటవీ సంపదను, సహజ వనరులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆపరేషన్ లో సెక్షన్ అధికారి అహ్మద్ అలీ, బీట్ అధికారులు నవీన్, బాలరాజు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లు దంపతులకు ఘన సన్మానం



దేవరకొండ అక్టోబర్ 12 (మహాప్రభ)
దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొండ మల్లేపల్లి లోని స్థానిక సాగర్ రోడ్డులో గల వాసవి మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.రెండవ రోజు సోమవారం వాసవి మాత భక్తులకు గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చింది.ఈ సందర్భంగా ఉత్సవాలకు ఆర్థికంగా సహకరించిన దాతలైన సీనియర్ జర్నలిస్టు బోనగిరి వెంకటేశ్వర్లు దంపతులకు మరియు దాతలను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్య సంఘం పట్టణ అధ్యక్షుడు పూర జనార్ధన్ ప్రధాన కార్యదర్శి దాచేపల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి కొత్త వెంకటేశ్వర్లు ఆర్గనైజర్ సెక్రెటరీ దొడ్డి సుధాకర్ రాచమల్ల నరసింహ ముచ్చర్ల కర్ణాకర్ మాధవి అమ్మనబోయిన యాదయ్య శ్రీదేవి బోనగిరి వెంకటేశ్వర్లు శాంతి పూజారి పవన్ కుమార్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు

కుమ్మరి సంఘం నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం



రామాయంపేట అక్టోబర్ 12 మహాప్రభ
మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పుర్తి గ్రామంలో కుమ్మరి కుల సంఘం నూతన కమిటీ సభ్యులను ఏడవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా కుమ్మరి కుమార్, ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్, కోశాధికారిగా నవీన్, సలహాదారుడిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా నరేష్ స్వామి ఎంపికైన వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే!!

-రూ. 20వేల ఆర్థిక సహాయం !!





వనపర్తి అక్టోబర్ 12 మహాప్రభ
పోయిన మంగళవారం వనపర్తి మండలం పెద్దగూడెం స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వనపర్తి పట్టణం 9వ వార్డు బుడగ జంగాల కాలనీకి చెందిన వారి ఆటో ప్రమోదానికి గురైంది ఈ ప్రమాదంలో ఎనిమిది మంది గాయపడగా అందులో వనజ అక్కడికక్కడే మృతి చెందింది. సుహాసిని అనే మహిళ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం ఉదయం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు .గాయపడిన వారితో మాట్లాడారు 20వేల రూపాయలను తక్షణ సహాయంగా అందించారు సుహాసిని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అధైర్యం అవసరం లేదని తాను ఎల్లవేళలా అండదండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన వారికి సూచించారు కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జర్నల్ సెక్రెటరీ బ్రహ్మంచారి, పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, ఎస్ ఎల్ ఎన్ రమేష్, కౌన్సిలర్లు పాకనాటి కృష్ణయ్య, గొల్ల రవి, పెబ్బేరు మండలాధ్యక్షులు యాపర్ల రామిరెడ్డి, వనపర్తి పట్టణ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, మాజీ జడ్పిటిసి గొల్ల వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, పాల రవి, చీర్ల జనార్దన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బ్రహ్మచారిణి గా .. వనదుర్గమ్మ

-కన్నుల పండువగా ఉత్సవాలు



పాపన్నపేట, అక్టోబర్12(మహాప్రభ)
పాపన్నపేట మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గాదేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు సోమవారం వన దుర్గామాతను గాయత్రి దేవి రూపంలో,గులాబీ రంగు చీరతో పాటు వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఈ అలంకరణలో అమ్మవారు భక్తులకు శోభయామానంగా దర్శనమిస్తున్నారు. ఆలయ ఆవరణ లోని గోకుల్ షెడ్ లో ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉదయం నుంచే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వీరేశం, సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చలో ఢిల్లీ-- మార్చ్ ఫర్ డెమోక్రసీ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

-రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసన.. ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పోరుబాట!

-"ఛలో ఢిల్లీ -- మార్చ్ ఫర్ డెమోక్రసీ'లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

-సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి.. ఓటు హక్కుల పరిరక్షణకు పారదర్శక చర్యలు తీసుకోవాలి



దేవరకొండ అక్టోబర్ 12 (మహాప్రభ)
దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటర్ల హక్కుల సంరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత సాధించాలనే డిమాండ్లతో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఛలో ఢిల్లీ -- మార్చ్ ఫర్ డెమోక్రసీ' కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని, ఎన్నికల సంఘం పనితీరుపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టు నేపథ్యంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి అర్హుడైన పౌరుడి ఓటుకు రక్షణ కల్పించడం ఎన్నికల సంఘం బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలపై వస్తున్న అభ్యంతరాలు, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై వ్యక్తమవుతున్న ప్రశ్నలకు సంబంధిత సంస్థలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మోదీ--షా ప్రభుత్వంపై ప్రశ్నలు..

ఎన్నికల సంఘం జవాబుదారీతనం అవసరం!

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలని బాలు నాయక్ అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ప్రస్తావిస్తూ, ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నామనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని పేర్కొన్నారు.
ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రతను కాపాడాలని, ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు రాజకీయ విమర్శలతో కాకుండా వాస్తవాలతో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కు, రాజ్యాంగ విలువల పరిరక్షణపై రాహుల్ గాంధీ లేవనెత్తుతున్న అంశాలను ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, నిరసన తెలపడం పౌరులకు ఉన్న హక్కులని, అలాంటి హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల జాబితాల్లో తప్పులు ఉంటే సరిదిద్దాలని, ప్రతి ఓటరుకు తన హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం ఉండాలంటే ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని బాలు నాయక్ పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం, రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రతను పరిరక్షించడం, ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడం కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఢిల్లీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, ఓటర్ల హక్కుల పరిరక్షణకు సంబంధించిన డిమాండ్లకు మద్దతు తెలిపారు.

జర్నలిస్టుల గళమే.. హక్కుల సాధనకు బలం!

-పెద్దవంగర ఐజేయూ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

-మండల అధ్యక్షుడిగా ఓరుగంటి సైదులు.. ప్రధాన కార్యదర్శిగా బారి విక్రమ్ యాదవ్

-గ్రామీణ పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వ చొరవ అవసరం



పెద్దవంగర, అక్టోబర్ 12 (మహాప్రభ):
జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ.. సంక్షేమానికి బాటలు వేయడం.. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) ముందుకు సాగాలని పలువురు పాత్రికేయులు ఆకాంక్షించారు. ఈ క్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పెద్దవంగర మండల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని జర్నలిస్టులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దూలం శ్రీనివాస్, జిల్లా కోశాధికారి బిజ్జాల వెంకటరమణ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శి ఎనగందుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా ఓరుగంటి సైదులు, ప్రధాన కార్యదర్శిగా బ బారి విక్రమ్ యాదవ్, కోశాధికారిగా జాటోత్ దామోదర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా చట్టు యాకన్న, జాటోత్ సుధాకర్, యాసారపు భాస్కర్ ఎంపికయ్యారు.

గ్రామీణ జర్నలిస్టులకు అండగా నిలవాలి

ఈ సందర్భంగా పెద్దవంగర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్యోజు రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిరంతరం శ్రమించే పాత్రికేయులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆరోగ్య, ప్రమాద బీమా సదుపాయాలు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు కల్పించడంతో పాటు విధి నిర్వహణలో తగిన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐకమత్యమే ప్రధాన బలమని, సంఘటితంగా ముందుకు సాగినప్పుడే సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తూ, వారి గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు.

నూతన కమిటీకి అభినందనలు

మండల నూతన కమిటీగా ఎన్నికైన సభ్యులకు తోటి పాత్రికేయులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రంగు లక్ష్మణ్ గౌడ్, సుంకరి ఓంకార్, జాటోత్ సుధాకర్, యాసారపు భాస్కర్, చట్టు యాకన్న, భద్రయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి మూడు దరఖాస్తులు

-ప్రజల సమస్యల స్వీకరణ.. పరిష్కారానికి అధికారుల దృష్టి



దేవరకద్ర, నియోజకవర్గం అక్టోబర్ 12: మహాప్రభ
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టే లక్ష్యంతో దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు దరఖాస్తులు అందాయి. వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన ఈ దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించి ఒకటి, మున్సిపల్ శాఖకు సంబంధించి ఒకటి, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మరొకటి ఉన్నాయి. ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. రెవెన్యూ, మున్సిపల్, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమస్యలపై వచ్చిన వినతులను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులు దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హర్షత్, మండల విద్యాధికారి బలరాంతో పాటు ఎంపీవో తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి వేదికగా అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సంబంధిత శాఖల నుంచి పరిష్కారం పొందేందుకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల పరిధిలో పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

మంగంపల్లిలో కోటి రూపాయలతో ఆధునిక ఆలయ నిర్మాణానికి ప్రత్యేక పూజలు.!!..

-భక్తిశ్రద్ధలతో హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు!!



వనపర్తి అక్టోబర్ 12 మహాప్రభ
వనపర్తి నియోజకవర్గంలోని పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో భక్తుల ఆధ్యాత్మిక ఆకాంక్షలకు అనుగుణంగా పాత ఆంజనేయస్వామి, శివాలయాల స్థానంలో రూ.కోటి వ్యయంతో ఆధునిక ఆలయాన్ని నిర్మించేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి, శారదరెడ్డి దంపతులు సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.బి ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు .అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక సంప్రదాయాలను పరిరక్షిస్తూ, భక్తులకు మెరుగైన ఆలయ సౌకర్యాలు కల్పించేందుకు చేపడుతున్న ఈ నిర్మాణ కార్యక్రమం మంగంపల్లి గ్రామ ప్రజలకు, భక్తులకు ప్రాధాన్యత సంతరించుకుంది నూతన ఆలయ నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత విస్తరించనుంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజా గారి బంగ్లాలో దేవీ నవరాత్రి పూజలు

-రాజా రాందేవరావును శాలువాతో సత్కరించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు



వనపర్తి: అక్టోబర్ 12 మహా ప్రభ

దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వనపర్తిలోని రాజా గారి బంగ్లా ఆస్థాన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజా రాందేవరావుతో కలిసి అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, వివిధ పార్టీల నాయకులు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రతి ఏడాది సంప్రదాయం ప్రకారం రాజా రాందేవరావును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ.. వనపర్తి అభివృద్ధికి రాజా వారి కుటుంబం విశేష సేవలు అందించిందన్నారు. బస్టాండ్, బస్ డిపో, పాత బస్టాండ్, ఉన్నత పాఠశాలలకు స్థలాలు కేటాయించడంతో పాటు పాలిటెక్నిక్ భవన నిర్మాణానికి 18 ఎకరాల స్థలం, పార్కుల ఏర్పాటుకు స్థలాలు అందించి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు సహకరించారని పేర్కొన్నారు. ఈ సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం రాజా వారిని సత్కరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా సతీష్ యాదవ్ తోపాటు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, బిజెపి నాయకులు రవి, లోక్సత్తా నాయకులు రాజ్ కుమార్, గిరిజన సంఘ నాయకులు తిరుపతి నాయక్, రామస్వామి, శివకుమార్, సురేష్, సాయికుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

మాజీ వార్డు సభ్యురాలు మసున పెంటమ్మ మృతి

-మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



ఆమనగల్లు,అక్టోబర్ 12 (మహాప్రభ)

ఆమనగల్లు మునిసిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కాలనీకి చెందిన గ్రామ పంచాయితీ మాజీ వార్డు సభ్యురాలు మసున పెంటమ్మ సోమవారం మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న హైదరాబాద్ టెలికాం బోర్డు సభ్యుడు,వస్పుల జంగయ్య, ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, పురుషోత్తం లు సోమవారం మృతురాలు పెంటమ్మకు నివాళులర్పించిన అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మృతు రాలి కుటుంబానికిఅండగా ఉంటామని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రజలు తదితరులు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

-ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చూడాలి: ఎస్పీ డి.జానకి



మిడ్జిల్, అక్టోబర్ 12 (మహాప్రభ)

మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు తమ వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఇతర సమస్యలకు సంబంధించి అందజేసిన దరఖాస్తులను ఎస్పీ గారు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి, సమస్యల వివరాలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి, బాధితుల సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై జాప్యం లేకుండా తక్షణమే స్పందించాలని, ప్రతి దరఖాస్తుపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేయడం, వారి సమస్యలకు పరిష్కారం చూపడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖను సంప్రదించినప్పుడు వారికి న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

తీదేడులో వైభవంగా ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ

-ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ.. దుర్గామాతకు ప్రత్యేక పూజలు

-ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి: మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి



చింతపల్లి, అక్టోబర్ 12 (మహాప్రభ)

: చింతపల్లి మండలం తీదేడు (వెంకటంపేట) గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, దుర్గామాత ఆరాధన, మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, కవిత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దైవచింతనతో సుఖసంతోషాలు

ఈ సందర్భంగా కాయితి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని సూచించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

విగ్రహం బహూకరించిన దాతలు

ధ్వజస్తంభం వద్ద ప్రతిష్ఠించిన ఆంజనేయస్వామి విగ్రహాన్ని సొనగంటి కృష్ణమాచారి, నాగమణి దంపతులు బహూకరించారు. అనంతరం ఆలయం ఎదుట భక్తులకు మహా అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమానికి మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, కవిత దంపతులతో పాటు దొబ్బల రామచంద్రమోహన్, రోజా దంపతులు సహకరించారు.

పాల్గొన్న ప్రజాప్రతినిధులు, భక్తులు దుర్గామాతకు తీదేడు సర్పంచ్ ఉలుపాల స్వప్న, శేఖర్ రెడ్డి దంపతులు, సొనగంటి కృష్ణమాచారి, నాగమణి దంపతులు, సొనగంటి శివ, శ్రీలక్ష్మి దంపతులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, పల్లగుట్ట వేణుగోపాల్, వరలక్ష్మి, పల్లగుట్ట రాములు, సత్తమ్మ, సొనగంటి గోవర్ధనాచారి, మర్ల యాదగిరి, కొరివి యాదగిరి, కొరివి రాధాకృష్ణ, కలగొని రాజశేఖర్, గొడుగు సత్తయ్య, శివర్ల శంకర్ యాదవ్, గునమోని శ్రీను, బొడ్డు ఆంజనేయులు, తిరుమని ప్రభాకర్, కాయితి కృష్ణారెడ్డి, మర్రు ప్రభాకర్ రావు, కాయితి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు, గ్రామ పెద్దలు, దాతలు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఎల్‌నినోను సాకు చూపి రైతుల సమస్యల నుంచి తప్పించుకోలేరు

-కరెంటు కోతలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే

-బీఆర్ఎస్ నేత లక్ష్మీ నరసింహా రెడ్డి



ఆమనగల్లు అక్టోబర్ 12 (మహాప్రభ)

ఎల్‌నినో సహజ వాతావరణ పరిణామమైనప్పటికీ, దాని ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు లక్ష్మీ నరసింహా రెడ్డి అన్నారు. సోమవారం ఆమనగల్లు మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్‌నినో అంశాన్ని రాజకీయాలకు ముడిపెట్టి విమర్శలు చేయడం మానుకుని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించాలని కాంగ్రెస్ నాయకులను డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు రైతులను అప్రమత్తం చేయడంతోపాటు, సాగునీటి సరఫరా, జలాశయాల్లో నీటి నిర్వహణ, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, సన్న వడ్ల బోనస్ పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులందరికీ అందాయో లేదో వెల్లడించాలని, ఈ పథకాల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీల అమలు గురించి సమాధానం చెప్పాలని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ప్రయోజనం చేకూర్చిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాన్ని విమర్శించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోలేదన్నారు. పంట చేతికొచ్చే సమయంలో విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతుంటే రైతులను ఆదుకోవాల్సింది పోయి, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించి, సాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎల్‌నినోను బీఆర్ఎస్ సృష్టించలేదని, ప్రకృతి పరిణామాల ప్రభావాన్ని తగ్గించి రైతులకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, చుక్క నిరంజన్ గౌడ్, అనూ ష శ్రీశైలం, సైదులు గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్, మాజీ వార్డు సభ్యులు కోట శ్రీనివాస్, వస్పుల సాయిలు, పార్టీ నాయకులు మీసాల వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ హఠావో-జెమ్లా తాండా బచావో

నారాయణఖేడ్, అక్టోబర్ 12 (మహాప్రభ)



సిర్గాపూర్ మండలం జెమ్లానాయక్ తండా వద్ద ఏర్పాటు చేస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ తొలగించి తాండాను కాపాడాలని గ్రామ సర్పంచ్ విస్లావత్ పార్వతి ఆధ్వర్యంలో తాండా వాసులు సోలార్ ప్లాంట్ హఠావో తాండాను బచావో అంటూ సోమవారం నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అనేక ఏళ్ల క్రితమే తాండా పెద్దలు భూమి యజమానులకు డబ్బులు చెల్లించి సాదా బైనామాలపై సంతకాలు తీసుకొని పక్క ఇళ్ళు నిర్మించుకొని జీవిస్తున్నాము అన్నారు.కొందరు వ్యక్తులు బినామీగా మారి మేము కొనుగోలు చేసిన భూములను తమ ఆధీనంలోకి తీసుకొని సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు అన్నారు.సోలార్ ఏర్పాటు సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు,తాండా వాసులకు ఎటువంటి సమాచారం ఇవ్వలేరు అన్నారు.సోలార్ ఏర్పాటు వల్ల పక్కనే ఉన్న తాండాకు,ప్రజలకు హానీ కూడా జరిగే ప్రమాదం ఉందని అన్నారు.గత 50 ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూములను సోలార్ ప్రాజెక్ట్ పేరుతో లాక్కోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.సబ్ కలెక్టర్,తహసీల్దార్ ఇతర అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది కాబట్టి సోలార్ ను తొలగించి తాండాను రక్షించాలని నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది అన్నారు.తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.తాండావాసులు చేపట్టిన నిరాహారా దీక్ష శిబిరం వద్దకు ఎస్సై మహేష్ చేరుకొని దీక్షకు గల కారణాలు అడిగి,భూమికి సంబందించిన ధ్రువీకరణ పత్రాలు ఉంటే చూపించాలని,సమస్యను ఉన్నత అధికారులు ధ్రుష్టికి తీసుకెళ్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో తాండా వాసులు తుకారం పవర్, విశ్వనాథ్,హరినాయక్,విశ్వనాథ్,పండరీ నాయక్,నారాయణ నాయక్,చంద్ర నాయక్,శీను నాయక్,పరశురాం జ్యోతిబాయి,అరు భాయి,శాంతిభాయి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కల్వర్టు పనులు ప్రారంభం

-రూ.2 లక్షల గ్రామపంచాయతీ నిధులతో మరమ్మత్తులు



గాంధారి:అక్టోబర్ 12 (మహాప్రభ)

గాంధారి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ నిధుల కింద రూ.2 లక్షలు కేటాయించి సీసీ కల్వర్టు మరమ్మత్తు పనులు ప్రారంభించామని గ్రామ సర్పంచ్ రేణుక సంజూ యాదవ్ తెలిపారు. గ్రామ ప్రజలు సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి మురికి కాలువలపై సీసీ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కామారెడ్డి భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లైన్ రమేష్, నీల రవి, జింగర్ సురేష్, తలకుక్కల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ పరామర్శ

నారాయణఖేడ అక్టోబర్ 12 (మహాప్రభ)



మనూర్ మండలం దూద్ గొండ గ్రామానికి చెందిన మాలిపాటల్ జగన్నాథ్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని సోమవారం నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారితో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్,మాజీ మండల అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, ఉపసర్పంచ్ అనిల్ పటేల్,దత్తురెడ్డి తదితరులు ఉన్నారు.

బిజినెస్

పెరగనున్న సిమెంట్ ధరలు!

-ఒక్కో బస్తాపై రూ.10--15 వరకు పెరిగే అవకాశం
-పెరిగిన ముడిసరుకు ధరలు, ఉత్పత్తి ఖర్చులు
-ఈ వారంలో ధరల పెంపునకు కంపెనీల యోచన
-పండుగల సీజన్‌లో డిమాండ్‌పై ఆశలు
-ఆదాయాలపై ప్రభావం తగ్గించుకునేందుకు నిర్ణయం



హైదరాబాద్:
సిమెంట్ ధరలు మరోసారి పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉత్పత్తి వ్యయాలు, ముడిసరుకు ధరలు పెరగడంతో సిమెంట్ కంపెనీలు ఈ వారంలో ధరలను పెంచాలని యోచిస్తున్నట్లు ఎంకే రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. ఒక్కో సిమెంట్ బస్తాపై రూ.10 నుంచి రూ.15 వరకు పెంపు ఉండొచ్చని అంచనా వేసింది. గత ఆరు నుంచి ఏడు నెలలుగా ముడిసరుకు ధరలు పెరగడం సిమెంట్ పరిశ్రమపై భారంగా మారింది. దీంతో ఉత్పత్తి ఖర్చులు పెరిగి కంపెనీల ఆదాయాలపై ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో పెరిగిన వ్యయాలను భర్తీ చేసుకునేందుకు ధరల పెంపునకు కంపెనీలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పండుగల సీజన్ ప్రారంభం కావడంతో నిర్మాణ రంగంలో సిమెంట్‌కు డిమాండ్ పెరుగుతుందని కంపెనీలు ఆశిస్తున్నాయి. డిమాండ్, సరఫరా పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో ధరల పెంపునకు ఇదే సరైన సమయమని భావిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. అయితే, ధరల పెంపు అమలైతే నిర్మాణ పనుల ఖర్చులు మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఇది ప్రతిపాదిత ధరల పెంపు మాత్రమే; కంపెనీల అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు..

-22,400 దిగువకు నిఫ్టీ..!



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలతో ముగిశాయి. ఎఫ్ఎంసీజీ, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఐటీ షేర్ల లో అమ్మకాల ఒత్తిడి సూచీలను కిందకు లాగింది. భారీ మార్కెట్ విలువ కలిగిన కంపెనీల షేర్లలో బలహీనత కనిపించడంతో మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి.సెన్సెక్స్ 547.65 పాయింట్లు నష్టపోయి 71,924.68 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 157.10 పాయింట్లు తగ్గి 22,363.35 వద్ద ముగిసింది. ప్రారంభంలో సానుకూలంగా కదిలిన నిఫ్టీ 22,600 స్థాయిని నిలబెట్టుకోలేకపోవడంతో అమ్మకాల ఒత్తిడికి లోనైందని మార్కెట్ నిపుణులు విశ్లేషించారు. నిఫ్టీకి తక్షణ మద్దతు 22,300-22,200 స్థాయిల మధ్య ఉందని నిపుణులు తెలిపారు. ఈ స్థాయి కిందకు దాటితే 22 వేల వరకు పడిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు మార్కెట్‌లో కోలుకోవడం కొనసాగాలంటే నిఫ్టీ తిరిగి 22,500-22,600 స్థాయిని అధిగమించాల్సి ఉంటుందని అంచనా వేశారు. నిఫ్టీలో అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్, ఐటీసీ, టెక్ మహీంద్రా షేర్లు అత్యధికంగా నష్టపోయిన వాటిలో నిలిచాయి. రంగాల వారీగా చూస్తే ఎఫ్ఎంసీజీ, ప్రభుత్వ రంగ బ్యాంకుల సూచీలు ఎక్కువగా పడిపోయాయి. అయితే మీడియా, కెమికల్స్ రంగాల షేర్లు లాభాలతో ముగిశాయి. ప్రధాన సూచీలు నష్టాల్లో ఉన్నప్పటికీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు కొంత మెరుగైన పనితీరు కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.08 శాతం పెరుగగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 1.42 శాతం లాభపడింది. రెండో త్రైమాసిక ఫలితాలపై ఆశలు మిడ్, స్మాల్‌క్యాప్ షేర్లకు మద్దతిచ్చాయని విశ్లేషకులు పేర్కొన్నారు.

తగ్గిన బంగారం ధరలు!

-22 క్యారెట్ల 10 గ్రాములపై రూ.400 తగ్గుదల
-24 క్యారెట్ల పసిడిపై రూ.440 కోత
-రూ.1,38,400కు చేరిన 22 క్యారెట్ల బంగారం
-రూ.1,50,980గా 24 క్యారెట్ల పసిడి ధర
-స్థిరంగా వెండి ధర.. కిలో రూ.2.45 లక్షలు



హైదరాబాద్:
బంగారం కొనుగోలుదారులకు కొంత ఊరట లభించింది. సోమవారం బులియన్ మార్కెట్‌లో పసిడి ధరలు తగ్గాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 తగ్గడంతో రూ.1,38,400కు చేరింది. అదేవిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.440 తగ్గి రూ.1,50,980గా నమోదైంది. మరోవైపు వెండి ధరలో ఎలాంటి మార్పు లేదు. కిలో వెండి ధర రూ.2,45,000 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. బంగారం ధరలు తగ్గడంతో ఆభరణాలు కొనుగోలు చేయాలనుకునే వారికి కొంత ఉపశమనం లభించనుంది. అయితే, ధరల్లో రోజువారీ మార్పులు ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు చేసే ముందు తాజా ధరలను పరిశీలించడం మంచిది.
తెలుగు రాష్ట్రాల్లోనూ ఇవే ధరలు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనూ ఇవే ధరలు కొనసాగనున్నాయి. అయితే, ఆభరణాల దుకాణాలను బట్టి తయారీ ఛార్జీల్లో వ్యత్యాసాలు ఉండవచ్చు. బంగారం కొనుగోలు చేసేటప్పుడు వర్తించే పన్నులు, తయారీ ఛార్జీలను కలిపి తుది ధరను తెలుసుకోవాలి. ప్రస్తుత ధరల ప్రకారం 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.1,38,400, 24 క్యారెట్ల బంగారం రూ.1,50,980గా ఉండగా, కిలో వెండి ధర రూ.2,45,000గా ఉంది.

స్పోర్ట్స్

ముంబై ఇండియన్స్ ట్రేడింగ్ డీల్..

మహిళా పేసర్‌కు రూ.10 లక్షలు..!





: మహిళల ప్రీమియర్ లీగ్ ఐదో సీజన్ వేలానికి ముందే ముంబై ఇండియన్స్ ప్లేయర్ ట్రేడింగ్‌తో వార్తల్లో నిలిచింది. అలాఅనీ హార్దిక్ పాండ్యా ను వదులుకోలేదు. టీ20ల్లో నిలకడగా రాణిస్తున్న మహిళా పేసర్ తారా నోరిస్ ను ముంబై మహిళల జట్టు భారీ ధరకు కొన్నది. అసోసియేటెడ్ దేశాల ప్లేయర్ అయిన నోరిస్‌ను యూపీ వారియర్స్ నుంచి ముంబై కొనుక్కుంది. ఏకంగా రూ.10 లక్షలు ఇచ్చి ఈ ఎడమ చేతివాటం పేసర్‌ను తీసుకుంది ముంబై. నిరుడు వేలంలో నోరిస్‌ను యూపీ ఇంతే ధరకు కొన్న విషయం తెలిసిందే.ఐదో సీజన్ మహిళల ప్రీమియర్ లీగ్ వేలం సమీపిస్తున్న వేళ ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 28న కొచ్చిలో వేలం జరగనుండగా.. అంతకు ముందే అనుభవజ్ఞురాలై పేసర్‌ను ట్రేడింగ్ పద్ధతిలో తమ కుటుంబంలోకి ఆహ్వానించింది ముంబై. ఫ్రాంచైజీ క్రికెట్‌లో, డబ్ల్యూపీఎల్‌లో నిలకడగా రాణిస్తున్న తారా నోరిస్‌ను భారీ ధరకు దక్కించుకుందీ మాజీ ఛాంపియన్. గత ఎడిషన్‌లో యూపీ వారియర్స్‌కు ఆడిన ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌ను రూ.10లకు కొనేసింది ముంబై. నాలుగో సీజన్ వేలంలో నోరాను యూపీ ఇంతే మొత్తానికి కొన్నది. దాంతో.. అంతే ధరకు ఇప్పుడు ఆమెను ముంబైకి అప్పగించింది యూపీ. తను ముంబైకి ఆడడం ఇదే మొదటిసారి కాదు. ఇదివరకు ది హండ్రెడ్ లీగ్‌లో ఎంఐ లండన్ జెర్సీతో నోరిస్ మైదానంలో మెరిసింది.

ఢిల్లీ వదిలేయడంతో

డబ్ల్యూపీఎల్‌లో తొలుత ఢిల్లీ క్యాపిటల్స్‌కు 2023 సీజన్‌లో ఆడిన తారా నోరిస్ ఆకట్టుకుంది. ఐదు మ్యాచులాడిన తను 4.33 సగటుతో తను 7 వికెట్లు తీసింది. ఆ తర్వాతి ఎడిషన్ వేలంలో నోరిస్‌ను యూపీ వారియర్స్ కొన్నది. అయితే.. మహిళల టీ20 వరల్డ్‌కప్ క్వాలిఫయర్ కోసం అమెరికా స్క్వాడ్‌కు ఎంపికవడంతో తను ఆ సీజన్ ఆడలేదు. 2026 సీజన్ వేలంలో యూపీ ఆమెకు రూ.10 లక్షలు చెల్లించింది. సెప్టెంబర్ 28న తుది గడువున నోరిస్‌ను అట్టిపెట్టుకుంది యూపీ. ఆ తర్వాత ముంబై ట్రేడింగ్ ప్రతిపాదన తీసుకురాగా తనను అంతే ధరకు అప్పగించేందుకు యూపీ అంగీకరించింది. దాంతో, వేలానికి ముందు ముంబై జట్టు విదేశీ ప్లేయర్ల కోటా నిండింది. ప్రస్తుతం ఎంఐ ఖాతాలో రూ.90 లక్షలున్నాయి.

49 ఏళ్లలో ఒకేఒక్కడు.. భారత దిగ్గజం సరసన లబూషేన్..!



సుదీర్ఘ ఫార్మాట్‌లో ఫామ్‌లేమితో విమర్శలు ఎదుర్కొంటున్న మార్నస్ లబూషేన్ దక్షిణాఫ్రికా పర్యటనలోనూ నిరాశపరుస్తున్నాడు. డర్బన్ టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ పెద్ద స్కోర్ చేయలే. కానీ, 49 ఏళ్లలో ఎవరికీ దక్కని అరుదైన రికార్డు సాధించాడీ ఆసీస్ స్టార్. వరసగా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ అతడు ఒకే స్కోర్ వద్ద ఔటయ్యాడు. అంతకుమించి ఆశ్చర్యపరిచే విషయం ఏంటంటే.. అతడు తొలి ఇన్నింగ్స్‌లో ఎన్ని బంతులాడాడో..దక్షిణాఫ్రికాతో డర్బన్ టెస్టులో ఆస్ట్రేలియా ఆటగాడు మార్నస్ లబూషేన్ అర్ధ శతకం కూడా చేయలే. అయినా సరే అతడు నెట్టింట వైరలవుతున్నాడు. అందుకు కారణం.. రెండు ఇన్నింగ్స్‌ల్లో తేలిపోయిన అతడు దాదాపు 50 ఏళ్ల టెస్టు చరిత్రలో ఎవరికీ సాధ్యమవ్వని రికార్డు పట్టేశాడు. వరసగా రెండు ఇన్నింగ్స్‌ల్లో ఒకే స్కోర్ చేయడమే కాదు సమానమైన బంతులు ఎదుర్కొన్న ప్లేయర్‌గా లబూషేన్ గుర్తింపు సాధించాడు.తొలుత 58 బంతులు ఆడి 37 పరుగులు చేసిన లబూషేన్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ 58 బంతులకు 37 పరుగులే చేసి ఔటయ్యాడు. దాంతో.. భారత దిగ్గజం సయ్యద్ కీర్మాణీ తర్వాత ఈ అరుదైన ఫీట్ సొంతం చేసుకున్న బ్యాటర్‌గా ఆసీస్ స్టార్ అవతరించాడు. 1977-78 సిరీస్‌లో ఆస్ట్రేలియాపై రెండు ఇన్నింగ్స్‌ల్లో 29 రన్స్ చేశాడు. అతడు రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ 62 బంతులే ఆడడం విశేషం. రెండు ఇన్నింగ్స్‌ల్లో 5 అరుదైన ఫీట్.. భారత దిగ్గజం తర్వాత

పాకిస్థాన్‌పై నిప్పులు.. మూడేళ్లకు మళ్లీ సెంట్రల్ కాంట్రాక్ట్..!



: స్వదేశంలో ఇటీవల పాకిస్థాన్‌పై నిప్పులు చెరిగిన ఓలీ రాబిన్సన్ కు ఇంగ్లండ్ సెంట్రల్ కాంట్రాక్టు దక్కింది. పునరాగమనంలో వికెట్ల వేటతో రెచ్చిపోతున్న ఈ పొడగరి పేసర్ వార్షిక కాంట్రాక్ట్‌కు ఎంపికయ్యాడు. 2026-27 సంవత్సరానికిగానూ సోమవారం ఇంగ్లండ్, వేల్స్ క్రికెట్ బోర్డు 30 మందికి జాతీయ కాంట్రాక్టులు ప్రకటించింది. వీరిలో ఏడుగురికి తొలిసారి ఈ హోదా సొంతమైంది. అలానే దేశవాళీ క్రికెట్‌లో మెరుస్తున్న తొమ్మిది మంది కుర్రాళ్లకు డెవలప్‌మెంట్ కాంట్రాక్ట్ అప్పగించింది.ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు వార్షిక కాంట్రాక్టులను ప్రకటించింది. అంతర్జాతీయంగా నిలకడగా రాణిస్తున్న స్టార్ ఆటగాళ్లందరికీ కాంట్రాక్ట్ కొనసాగించింది. 2026-27 సంవత్సరానికిగా సోమవారం కెప్టెన్లు జో రూట్, హ్యారీ బ్రూక్‌లతో పాటు 30 మందికి వార్షిక వేతనాలను ఖరారు చేసింది. సొంతగడ్డపై పాకిస్థాన్‌తో సిరీస్‌లో పునరాగమనం చేసి 21 వికెట్లతో చెలరేగిన పొడగరి పేసర్ రాబిన్సన్ మూడేళ్ల తర్వాత కాంట్రాక్ట్ దక్కించుకున్నాడు.ఈమధ్య ఆకట్టుకున్న సామ్ కుక్, టామ్ బాంటన్, జోర్డన్ కాక్స్, హెన్రీ క్రాకాంబే, ఎమిలియో గే, మాథ్యూ ఫిషర్, డాన్ లారెన్స్‌లకు తొలిసారి సెంట్రల్ కాంట్రాక్ట్ అప్పగించింది ఈసీబీ. టీ20ల్లో బంతితో అదరగొడుతున్న సోనీ బేకర్, కాక్స్, క్రాకాంబెలతో ఇంగ్లండ్ బోర్డు రెండేళ్ల ఒప్పందం చేసుకుంది. మొత్తంగా 11 మంది ఆటగాళ్లకు 2028 సెప్టెంబర్ 30వ తేదీ వరకు కాంట్రాక్ట్ కొనసాగనుందని ఈసీబీ వెల్లడించింది.

ఇంగ్లండ్ సెంట్రల్ క్రాంట్రాక్టు జాబితా 2026-27 : జో రూట్, హ్యారీ బ్రూక్, రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, సోనీ బేకర్, టామ్ బాంటన్, షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, బట్లర్, కార్సే, సామ్ కుక్, జోర్డన్ కాక్స్, హెన్రీ క్రాకంబే, సామ్ కరన్, లియాం డాసన్, బెన్ డకెట్, ఎమిలియో గే, మాథ్యూ ఫిషర్, విల్ జాక్స్, డాన్ లారెన్స్, సకీబ్ మహమూద్, జేమీ ఓవర్టన్, ఓలీ పోప్, మాథ్యూ పాట్స్, ఆదిల్ రషీద్, ఓలీ రాబిన్సన్, ఫిల్ సాల్ట్, జేమీ స్మిత్, జోష్ టంగ్.

ఇంగ్లండ్ డెవలప్‌మెంట్ కాంట్రాక్ట్ జాబితా 2026-27 : జేమీ కోల్స్, మసన్ క్రనే, జోష్ హల్, ఎడీ జాక్, బెన్ మెక్‌కిన్నే, లియాం ప్యాటర్సన్ వైట్, థామస్ రే, మాథ్యూ రెవిస్, మిచ్ స్టాన్లీ.

అతడి నిర్ణయమే ఫైనల్..

- పెళ్లి పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన మమితా బైజు

ప్రేమలు సినిమాతో తెలుగులో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది మలయాళ భామ మమితా బై . ఇటీవలే సూర్యతో నటించిన విశ్వనాథ్ అండ్ సన్స్ మూవీతోపాటు బెత్లెహామ్ కుటుంబ యూనిట్ సినిమాలతో మంచి హిట్స్‌ను ఖాతాలో వేసుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయిన ఈ భామ పెళ్లిపై వస్తున్న పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.తాను ఎవరిని పెళ్లి చేసుకుంటాననే విషయంతోపాటు తన జీవితంలోని ప్రతీ స్టెప్‌ను తన సోదరుడు మిథున్ బైజు నిర్ణయిస్తాడని చెప్పింది మమితా బైజు. నేను, నా సోదరుడు మిథున్ బైజు స్నేహితుల కంటే ఎక్కువ. నాకు సంబంధించి ప్రతీ నిర్ణయం మిథునే తీసుకుంటాడు. నా పెళ్లి విషయంలో కూడా మిథున్ తీసుకునే నిర్ణయమే ఫైనల్. నాకు వచ్చే లవ్ ప్రపోజల్స్ ను హ్యాండిల్ చేసేది కూడా అతడే.. అంటూ కామెంట్ సెక్షన్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మమితా బైజు ఏంటీ..? అని రాసి ఉన్న డైలామాతో కూడిన మినియన్ స్టిక్కర్‌ను పోస్ట్ చ?స్తూ తన పెళ్లిపై వస్తున్న పుకార్లకు చెక్ పెట్టింది.



‘రామాయణ’ రెండో ట్రైలర్ దసరాకేనా..

-అక్టోబర్ 20న మరో భారీ అప్‌డేట్!



భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత భారీ అంచనాలు నెలకొల్పుతున్న చిత్రాల్లో ‘రామాయణ’ కూడా ఒకటి. దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ పౌరాణిక గాథలో బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీతాదేవిగా, కన్నడ స్టార్ యశ్ రావణుడిగా కనిపించనున్నారు. అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో చిత్రానికి సంబంధించిన రెండో థియేట్రికల్ ట్రైలర్‌ను దసరా సందర్భంగా విడుదల చేయనున్నారనే ప్రచారం ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.‘రామాయణ’ చిత్రానికి సంబంధించిన రెండో ట్రైలర్‌ను అక్టోబర్ 20, 2026న విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే రోజున ప్రపంచవ్యాప్తంగా ముందస్తు టికెట్ విక్రయాలు కూడా ప్రారంభం కానున్నాయని కథనాలు పేర్కొంటున్నాయి. అయితే రెండో ట్రైలర్ విడుదల తేదీపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. దసరా పండుగ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేస్తే సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా శ్రీరాముడి శక్తి, రావణుడి భీకరమైన రూపాన్ని ప్రధానంగా చూపిస్తూ ఈ కొత్త ట్రైలర్‌ను రూపొందిస్తున్నారనే వార్తలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే ట్రైలర్‌లో ఉండబోయే సన్నివేశాల వివరాలపై కూడా అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి పాత్రలో నటిస్తుండగా, సాయిపల్లవి సీతాదేవిగా కనిపించనున్నారు. ఇక ‘కేజీఎఫ్’ చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న యశ్.. రావణుడి పాత్రను పోషిస్తున్నారు. ఈ ముగ్గురు ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనుండటంతో సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచే అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.శ్రీరాముడి ధర్మం, రావణుడి శక్తి, సీతాదేవి పాత్ర చుట్టూ సాగే కథను అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తెరపైకి తీసుకురావడమే చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రణ్‌బీర్, యశ్ పాత్రల రూపకల్పన ఎలా ఉండబోతోందనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. యశ్ కూడా నిర్మాణ భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు సమాచారం.

రామ్ చరణ్ -- అనిరుధ్ కాంబినేషన్ ఫిక్స్..

-క్రేజీ కాంబోపై భారీ అంచనాలు!



టాలీవుడ్‌లో ప్రస్తుతం స్టార్ హీరోల సినిమాలకు సంగీతం అందించే విషయంలో అనిరుధ్ రవిచందర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తనదైన సంగీతంతో దక్షిణాది సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఈ యువ సంగీత దర్శకుడు.. ఇప్పుడు మెగా అభిమానులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఓ క్రేజీ కాంబినేషన్‌లో భాగం కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. మెగాపవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కలయికలో తెరకెక్కనున్న సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనున్నారనే వార్త ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.రామ్ చరణ్‌కు టాలీవుడ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. మరోవైపు అనిరుధ్ రవిచందర్ తన సంగీతంతో భారీ సినిమాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఆయన స్వరపరిచిన పాటలు, నేపథ్య సంగీతం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో చరణ్ సినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తే ఎలా ఉంటుందనే ఆసక్తి చాలాకాలంగా అభిమానుల్లో ఉంది. ఇప్పుడు రామ్ చరణ్, సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న చిత్రానికి అనిరుధ్ పేరు వినిపిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు మరింత పెరుగుతున్నాయి. అయితే ఈ కాంబినేషన్‌పై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రామ్ చరణ్, అనిరుధ్ కలిసి పనిచేయాల్సిన అవకాశం గతంలోనే వచ్చినట్లు తెలుస్తోంది. చరణ్ నటించిన యాక్షన్ చిత్రం ‘బ్రూస్ లీ’కి తొలుత అనిరుధ్‌ను సంగీత దర్శకుడిగా ఎంపిక చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే చివరకు ఆ సినిమాకు ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించారు. అప్పట్లో రామ్ చరణ్‌తో కలిసి పనిచేయాలనే ఆసక్తిని అనిరుధ్ సామాజిక మాధ్యమాల్లో కూడా వ్యక్తం చేసినట్లు అభిమానులు గుర్తుచేస్తున్నారు. దీంతో వీరిద్దరి కలయిక ఎప్పుడు సాధ్యమవుతుందనే చర్చ అప్పటి నుంచే కొనసాగుతోంది. ఇప్పుడు సుకుమార్ దర్శకత్వంలో రూపొందనున్న సినిమా కోసం ఈ కాంబినేషన్ కుదిరిందనే ప్రచారం రావడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

అమ్మాయి షూటింగ్‌కి బయలుదేరింది

ఆ సినిమా తర్వాత రెండేండ్లపాటు నటనకు దూరంగా ఉన్న నివేదా.. మళ్లీ కెమెరా ముందుకు రానున్నది. ‘శ్రీమతి’ అనే ఫ్యామిలీ డ్రామాలో ఆమె నటించనున్నారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకుడు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈచిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం కానున్నది. ఈ కొత్త ప్రయాణం గురించి నివేదా థామస్ తన సోషల్ మీడియా వేదికగా స్పందించింది. ‘అంతా సిద్ధమైంది.. ఓ కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నాను.ఇది నాకు తెలిసిన ప్రపంచమే అయినప్పటికీ ఎంతో అవసరమైనదీ.. ప్రత్యేకమైనది. కొత్త సినిమా సెట్‌లో మొదటి రోజు దగ్గర పడుతుండటంతో నాలో ఓ రకమైన ఆందోళనగా భయంగా ఉంది. ఇది ఆతృత కాదు. పని మొదలుపెట్టాలనే ఉత్సాహం. ఓ అమ్మాయి సినిమా చిత్రీకరణ కోసం బయలుదేరింది’ అని నివేదా పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.

సర్దార్ డైరెక్టర్‌తో యశ్ సినిమా..
క్రేజీ టాక్ నిజమయ్యేనా..?



కార్తీ హీరోగా నటించిన సర్దార్ సినిమాతో మంచి హిట్ అందుకున్నాడు కోలీవుడ్ డైరెక్టర్ పీఎస్ మిత్రన్. అయితే భారీ అంచనాల మధ్య వచ్చిన సీక్వెల్ ప్రాజెక్ట్ సర్దార్ 2 మాత్రం బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. తాజాగా ఈ తమిళ దర్శకుడికి సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. పీఎస్ మిత్రన్ ఇండియానా జోన్స్ ఫ్రాంచైజీ స్ఫూర్తిగా ఓ ఎక్సయిటింగ్ అడ్వెంచరస్ ఫిల్మ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడట.ఇందులో కన్నడ స్టార్ యాక్టర్ యశ్ హీరోగా కనిపించబోతున్నాడట. తాజా టాక్ ప్రకారం పీఎస్ మిత్రన్ యశ్ కథ వినిపించగా.. సినిమా ఐడియా యశ్‌కు బాగా నచ్చిందని ఇన్‌సైడ్ టాక్. ఇందులో యశ్ చాలా కొత్త గెటప్‌లో కనిపించబోతున్నాడట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఈ ఇద్దరి కాంబో సెట్స్‌పైకి వెళ్లడం పక్కా అని తెలుస్తోండగా.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యశ్ ప్రస్తుతం నితేశ్ తివారి తెరకెక్కిస్తున్న రామాయణ సినిమాలో నటిస్తున్నాడు. ఇందులో రావణుడిగా కనిపించబోతున్నాడు యశ్. దీంతోపాటు యశ్ ప్రస్తుతమున్న ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ పూర్తి చేసిన తర్వాత పీఎస్ మిత్రన్ ప్రాజెక్టు ముందుకు కదలనుందనే చర్చ నడుస్తోంది. మరి యశ్-పీఎస్ మిత్రన్ కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పైకి రావాలంటే ఎన్నాళ్లు వేచి ఉండాలో మరి.

డ్యాన్స్ షో ఆఫర్ వస్తే అనుపమ పరమేశ్వరన్ షాకయ్యిందట..



రింగురింగుల జుట్టుతో కుర్రకారు మనసులో చెరగని ముద్రవేసుకుంది కేరళ చిన్నది అనుపమ పరమేశ్వరన్. మలయాళంతోపాటు తెలుగు, తమిళ భాషల్లో స్టార్ యాక్టర్లతో కలిసి నటిస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఈ బ్యూటీని ఒక ఆఫర్ సర్‌ప్రైజ్ చేసిందట. ఇంతకీ ఏ సినిమానో అనుకుంటున్నారా..? కాదండి.. అనుపమకు ఓ పాపులర్ డ్యాన్స్ రియాలిటీ షో నుంచి ఆఫర్ వచ్చింది. తెలుగు రియాలిటీ డ్యాన్స్ షో ‘ఢీ’ నయా సీజన్‌కు జడ్జిగా చేయాలని ఆఫర్ రావడంతో షాకయ్యానని చెప్పింది అనుపమ.ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో అనుపమ మాట్లాడుతూ.. సినిమాలకు అతీతంగా కొత్త అవకాశాలను అన్వేషించడం తనకు ఇష్టమని చెప్పింది. సినిమాలో తన మార్క్ చూపించిన తర్వాత షార్ట్ ఫిల్మ్, మ్యూజిక్ వీడియోల్లో నటించే అవకాశాలు వచ్చాయని... ఢీ షోకు జడ్జిగా చేయాలనే ఆఫర్ వస్తుందని తానెప్పుడు ఊహించలేదని, డిఫరెంట్ ఫార్మాట్లలో ప్రయోగాలు చేయడాన్ని ఎంజాయ్ చేయడం వల్ల తాను షో చేసేందుకు ఒప్పుకున్నానని చెప్పుకొచ్చింది. ఎప్పుడైనా కొంతగా ప్రయత్నించే ఆసక్తికరమైన అవకాశాలు వస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానంది అనుపమ. డ్యాన్స్ షోకు జడ్జిగా చేయాలని అనుపమ నిర్ణయించుకోవడం కొత్త అనుభవాలను ఆవిష్కరించుకోవాలనే తన తపనను ప్రతిబింబిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి డ్యాన్స్ రియాలిటీ షోకు జడ్జిగా ప్రేక్షకుల దగ్గర అనుపమ ఎలాంటి మార్కులు కొట్టేస్తుందనేది చూడాలి.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com